విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ
స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా
రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 176 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 19 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 176 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 19 FRIDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# శ్వేతపత్రాలపై చంద్రబాబు అనూహ్య నిర్ణయం !



అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పలు కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి. అదే సమయంలో గత వైసీపీ పాలనపై శ్వేతపత్రాలు కూడా విడుదలవుతున్నాయి. ఇప్పటికే అమరావతి, పోలవరం, మైనింగ్, సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు..వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో రాష్ట్రం ఎలా నష్టపోయిందో వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇవాళ మాత్రం చంద్రబాబు శ్వేతపత్రాలపై అనూహ్య నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గత వైసీపీ పాలనపై 7 నుంచి 8 శ్వేతపత్రాలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో గత వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో చోటు చేసుకున్న అక్రమాలను గణాంకాలతో సహా అధికారుల నుంచి తీసుకుని శ్వేతపత్రాల రూపంలో విడుదల చేస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల చేసిన శ్వేతపత్రాల్ని చంద్రబాబు సచివాలయం నుంచి విడుదల చేశారు. ఇదే క్రమంలో ఇవాళ శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమయ్యారు. కానీ హఠాత్తుగా వెనక్కి తగ్గారు.రాష్ట్ర ప్రభుత్వం వెలువరిస్తున్న శ్వేతపత్రాల్లో మిగిలిన మూడింటిని అసెంబ్లీలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో శాంతి భద్రతలు, ఆర్థిక, ఎక్సైజ్ శాఖల శ్వేతపత్రాలు ఉన్నాయి. వీటిని త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అయితే ఈ నిర్ణయం వెనుక అసలు కారణం వేరే ఉందనే చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వరుసగా చిన్నారులపై అత్యాచారాలు, ప్రత్యర్థి వైసీపీ నేతలపై దాడులు చోటు చేసుకుంటున్నాయి. విన్న వినుకొండలో వైసీపీ నేత రషీద్ నరికివేత, ఇవాళ పుంగనూరులో రాళ్ల దాడి ఇలా వరుసగా శాంతిభద్రతలను ప్రశ్నించేలా ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం ఇస్తే విపక్షాలు టార్గెట్ చేసే అవకాశం ఉండటంతో వెనక్కి తగ్గారని చెప్తున్నారు. ఎలాగో దీనిపై వెనక్కి తగ్గారు కాబట్టి మిగిలినవి కూడా అసెంబ్లీలోనే ఇచ్చేస్తే మీడియా ప్రశ్నలతో ఇబ్బంది ఉండదని భావించినట్లు కనిపిస్తోంది.

## ప్రైవేటు 'కోటా' నిలిపివేత.. కర్ణాటక సీఎం క్లారిటీ



బెంగళూరు: ప్రైవేటు ఉద్యోగాల్లో కన్నడిగులకే ప్రాధాన్యం ఇచ్చేందుకు తీసుకువచ్చిన బిల్లుపై కొంత గందరగోళం నెలకొన్నందునే తాత్కాలికంగా నిలిపివేసినట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు.వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు."సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగలేదు. అప్పటికే మీడియాలో కథనాలు వచ్చాయి. దాంతో కొంత గందరగోళం ఏర్పడింది. వచ్చే సమావేశంలో వాటిని చర్చించి సందేహాలను నివృత్తి చేస్తాం. దీనిపై సభలోనూ వివరంగా చర్చిద్దాం" అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. ప్రైవేటు బిల్లుపై ముఖ్యమంత్రి వైఖరి స్పష్టంగా లేదని, దీనిపై క్లారిటీ ఇవ్వాలంటూ విపక్ష నేత ఆర్ అశోకా డిమాండ్ చేసిన నేపథ్యంలో సీఎం ఇలా స్పందించారు. బిల్లు అంశంపై అసెంబ్లీలో అధికార, విపక్షాల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. బిల్లుపై ప్రభుత్వం భిన్న వ్యాఖ్యలు చేయడం, చివరకు దాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం తుగ్లక్ పాలనలా ఉందని విపక్ష నేత తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి బదులిచ్చిన సీఎం.. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

## అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉంది



అమరావతి: హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు."రాష్ట్రంలో బాధితులనే నిందితులుగా చేసిన చీకటి రోజులు పోయి నెల దాటింది. కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకలించేస్తోంది. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలు చేసి మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఏ ఘటననూ ఉపేక్షించం.. ఏ నిందితుడినీ వదిలేది లేదు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వమిది" అని లోకేశ్ తెలిపారు.

## ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం.. పట్టాలు తప్పిన పలు బోగీలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది.గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు.ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీ లోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ప్రమాదం గురించి తెలియగానే యూపీ



ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని రైళ్లను రద్దు చేశారు.

## కేసు నమోదైంది.. సీఐడీ అధికారుల్ని సస్పెండ్ చేయాలి



గుంటూరు: తనపై హత్యాయత్నం చేశారని సీఎం జగన్, సీఐడీ అధికారులపై ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా కేసుకు సంబంధించి వివరాలు, పురోగతి గురించి తెలుసుకునేందుకు ఆయన గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని, మీడియా వల్లే బతికిపోయానని తెలిపారు."నా ఫిర్యాదు మేరకు మాజీ సీఐడీ డీజీ సునీల్‌కుమార్, విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, జీజీహెచ్ ప్రభావతిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలు తెలుసుకోవడానికే ఎస్పీ కార్యాలయానికి వచ్చాను. నా దగ్గర ఉన్న సమాచారం అందించాను. అప్పటి కలెక్టర్ తీసుకున్న చర్యలు కూడా నిబంధనకు విరుద్ధంగా ఉన్నాయి. కేసు నమోదైంది కాబట్టి.. సీఐడీ అధికారుల్ని సస్పెండ్ చేయాలి"అని రఘురామ అన్నారు.

## 'ఇండియా' కూటమి ఎంపీ ఎన్నికపై హైకోర్టుకు పన్నీర్ సెల్వం



చెన్నై: తమిళనాడులో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి తరఫున గెలిచిన పలువురు నేతల ఎన్నికను సవాల్ చేస్తూ వారి ప్రత్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు.అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ సీఎం పన్నీర్‌సెల్వం, భాజపా నేత నాగేంద్రన్, డీఎండీకే నేత వి.విజయ ప్రభాకరన్ గురువారం మద్రాస్ హైకోర్టు ఎదుట హాజరయ్యారు. రామనాథపురం సీటు నుంచి 'ఇండియా' కూటమి తరఫున బరిలో నిలిచి గెలిచిన ఐయూఎంఎల్ నేత కె. నవాస్ ఎన్నికను పన్నీర్ సెల్వం సవాల్ చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పన్నీర్‌పై నవాస్ 1,66,782 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే.మరోవైపు, తిరునల్వేలి సీటు నుంచి గెలిచిన కాంగ్రెస్ నేత రాబర్ట్ బ్రూస్ ఎన్నికపై భాజపా నేత నాగేంద్రన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న నాగేంద్రన్.. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిగా పోటీ చేసి 1.65లక్షల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇకపోతే, విరుదునగర్ నుంచి గెలుపొందిన కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ ఎన్నికపై డీఎండీకే నేత విజయ ప్రభాకరన్ పిటిషన్ వేశారు.ఈ ఎన్నికల్లో మాణికం ఠాగూర్‌పై విజయ ప్రభాకరన్ 4వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.


## ఏపీలో పలు విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జ్ వీసీల నియామకం




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పలు విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జ్ వీసీలను ప్రభుత్వం నియమించింది. ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ బాబ్జీ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.డీఎంఈ నరసింహంకు వీసీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్వీయూ ఇన్‌ఛార్జ్ వీసీగా చిప్పాడ అప్పారావు, ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీగా బి.అనిత నియమితులయ్యారు. వివిధ వర్సిటీలకు నియమించిన వీసీల వివరాలను పరిశీలిస్తే..

ఆంధ్రా యూనివర్సిటీ- గొట్టపు శశిభూషణ్‌రావు
నాగార్జున యూనివర్సిటీ - కంచర్ల గంగాధర్
జేఎన్‌టీయూ అనంతపురం - సుదర్శన్‌రావు
పద్మావతి మహిళా వర్సిటీ - వి. ఉమ
జేఎన్‌టీయూ విజయనగరం - రాజ్యలక్ష్మి
జేఎన్‌టీయూ కాకినాడ - మురళీ కృష్ణ
నన్నయ వర్సిటీ - వై. శ్రీనివాసరావు
విక్రమ సింహపురి వర్సిటీ - సారంగం విజయభాస్కర్‌రావు
కృష్ణా వర్సిటీ - ఆర్. శ్రీనివాస్‌రావు
రాయలసీమ వర్సిటీ - ఎన్‌టీకే నాయక్
ద్రవిడ వర్సిటీ - ఎం. దొరస్వామి
ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ - విశ్వనాథకుమార్
ఆంధ్రకేసరి వర్సిటీ (ఒంగోలు) - డీవీఆర్ మూర్తి
అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీ - పఠాన్ షేక్ ఖాన్

## త్వరలోనే అందుబాటులోకి అన్న క్యాంటీన్లు



అమరావతి: త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు వస్తాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వచ్చే నెల 10 నాటికి చాలా చోట్ల పనులు పూర్తవుతాయన్నారు.సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని అన్న క్యాంటీన్లు ఒకే మోడల్‌లో ఉంటాయని, రూ.5కే అల్పాహారం, భోజనం అందిస్తామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా వ్యాప్తి చెందుతోందన్న ఆయన.. పిడుగురాళ్లలో నీరు కలుషితమై వందమందికి డయేరియా సోకిందని తెలిపారు. పైపులు మరమ్మతులు చేయవం వల్లే కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. మురికి కాల్వల నిర్వహణ విషయంలో జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సిల్ట్ తీసేందుకు 106 పురపాలక సంఘాలకు రూ.50 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. సిల్ట్ తీయడంతోపాటు, 24 గంటల్లో దానిని తరలించాలని చెప్పారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో అందరూ నీళ్లను కాచుకొని తాగాలని సూచించారు. చెత్తపన్ను అంశంపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## నీట్ పేపర్ లీక్.. నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థుల అరెస్టు

దిల్లీ: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంలో సీబీఐ అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేసిన అధికారులు.తాజాగా నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థుల్ని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా బిహార్‌లోని పట్నా ఎయిమ్స్‌లో చదువుతున్న వారే కావడం గమనార్హం. అరెస్టయిన వారిలో ముగ్గురు (చందన్ సింగ్, రాహుల్ అనంత్, కుమార్ షాను) ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతుండగా.. మరొకరు (కరన్ జైన్) మొదటి సంవత్సరం చదువుతున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ నలుగురు విద్యార్థుల్ని విచారించాల్సి ఉందని ముందుగానే సమాచారం ఇచ్చిన సీబీఐ అధికారులు.. ఎయిమ్స్ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుల సమక్షంలో హాస్టల్ గదుల నుంచి తీసుకెళ్లారు. అనంతరం వారి హాస్టల్ గదుల్ని సీల్ చేశారు. వీరిని సీబీఐ అదుపులోకి తీసుకున్నట్లు ఎయిమ్స్ పట్నా డైరెక్టర్ జీకే పాల్ వెల్లడించారు. డీన్, హాస్టల్ వార్డెన్, డైరెక్టర్ ఓఎస్‌డీ సమక్షంలో వారిని అదుపులోకి తీసుకుందన్నారు.నీట్ పరీక్ష జరగడానికి ముందు ఝూరండ్‌లోని హజారీబాగ్‌లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూ%)కి చెందిన ట్రంక్ పెట్టె నుంచి నీట్ పేపర్‌ను తస్కరించాడన్న కేసులో 2017 బ్యాచ్ ఎన్ఐటీ జంషెడ్‌పూర్ సివిల్




ఇంజినీర్ పంకజ్ కుమార్ అలియాజ్ ఆదిత్యను అరెస్టు చేసిన రెండు రోజుల తర్వాత వీరిని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. పంకజ్ బకారోకు చెందినవాడు కాగా.. పట్నాలో అతడిని అరెస్టు చేశారు. అలాగే, అతడికి సహకరించిన రాజు సింగ్‌ను కూడా అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును కొనసాగిస్తోంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి

## వన్ కే వాక్ ర్యాలీ లో ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి




రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 18:ద్విచక్ర వాహనదారులుహెల్మెట్ ధరించి వెళ్ళితే ప్రమాదాలను నివారించవచ్చునని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి పేర్కొన్నారు. గురువారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ కే వాక్ ర్యాలీ లో ఆయన హాజరుయ్యారు.రాయచోటి కోర్టు ఆర్టిసి బస్టాండ్ నుండి బంగ్లా సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోండని నినాదాలు చేశారు. ఈ ర్యాలీ లోరాయచోటి బార్ ప్రెసిడెంట్ వగిడాల శ్రీనివాసులు న్యాయవాదులు ఎం వి రమణ ఎం నాగేశ్వరరావు సి వి రమణ మూర్తి కళ్యాణ్ విశ్వనాథ్ పవన్ కుమార్ స్వామి రాయచోటి అర్బన్ ఎస్ఐ కృష్ణ పోలీస్ సిబ్బంది, వీరభద్ర కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రాయల్ జర్నలిజం ( ములకలచెరువు ) జూలై 18 : తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం కే జి ఎన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిర్వహించిన డాక్టర్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు ఎస్సై తిప్పే స్వామి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి సిఐ ఎస్ఐ పండ్లు పంచిపెట్టారు. ఇదే క్రమంలో ఈ కార్యక్రమానికి తహసిల్దార్ బి అనిల్ కుమార్ హాజరయ్యారు. సుమారు 52 మంది రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారని కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పొలప్ప రక్తదానం చేసి ఆదర్శప్రాయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రశాంత్, కోనంగి శ్రీనివాసులు, మస్తాన్, కోనంగి హరీష్, కోనంగి చంద్ర, జరిపిటి నాగేంద్ర, విడగొట్టి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుష్టువ్యాధి సర్వే

## డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 18 : ఇంటింటి కుష్టు వ్యాధిగ్రస్థుల సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి సమాజంలో ఉన్న కుష్ఠ వ్యాధి గ్రస్థులను గుర్తించి, నిర్ధారణ పరీక్షలు చేయించి నిర్ధారణ ఐతే పూర్తి స్థాయి చికిత్స ఉచితంగా ఇప్పించాలని తదుపరి కుష్టు రహిత సమాజ స్థాపనే లక్ష్యం అని డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య అన్నారు.రాయచోటి అర్బన్ లోని వాల్మీకి వీధి లోని పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఎల్.సి.డి.సి.(కుష్టు వ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వే) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఆశాకార్యకర్తలు మరియు ఎంపిక చేసి శిక్షణ పొందిన మగ కార్యకర్తలు ద్వారా ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే నిర్వహిస్తారని అన్నారు. స్పర్శ, నొప్పి లేని మచ్చలు శరీరంలో ఏ భాగం లో నైనా ఉండవచ్చు ఇటువంటి మచ్చలను చూపించి కుష్టు వ్యాధి కాదని నిర్ధారణ చేసుకోవాలని లేనిచో నిర్లక్ష్యం వహించిన ఎడల కుష్టు వ్యాధి ఉన్నచో ఇబ్బందులు పడాలని అన్నారు. కావున ప్రజలు ఈ సర్వే కు సహకరించాలని డాక్టర్ కొండయ్య కోరారు. ఈకార్యక్రమంలో అదనపు డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ శైలజ,డి.ఎన్. ఎమ్.ఓ.డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,పి.ఎమ్.ఓ.రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల సమావేశానికి హాజరుకానున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 18 : ఈనెల 19వ తేదీ శుక్రవారం జరిగే చిన్నమండెం మండల సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. హాజరుకానున్నారు. ఉదయం 10.00 గంటలకు చిన్నమండెం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై వివిధ శాఖలలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులకు చర్చించడం జరుగుతుంది.

# విద్యుత్ కనెక్షన్ తొలగించాడని వ్యక్తి లైన్ మెన్ పై దాడి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూలై 18 : మూడు నెలలుగా కరెంట్ బిల్ పెండింగ్ లో ఉండడంతో విద్యుత్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పాపులర్ షూ షాప్ వెనక గాంధీ బజార్ లో సలీం అనే వ్యక్తికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్ ను జూనియర్ లైన్ మెన్ పారూఖ్ గురువారం ఉదయం 10 గంటలకు వెళ్లి విద్యుత్ కనెక్షన్ ను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న సలీం అనే వ్యక్తి సాయంత్రం 4.30 గంటల సమయంలో పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల విద్యుత్ కార్యాలయం వద్దకు వచ్చి జూనియర్ లైన్ మెన్ ఫారూఖ్ పై దాడి చేయడమే కాకుండా నీవు ఎవడు రా నా ఇంటికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్ కట్ చేయడానికి అంటూ నానా దుర్భాషలాడాడు. అక్కడే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సలీం అనే వ్యక్తిని అడ్డుకోవడంతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చిన పోలీసులు సలీం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ కార్యాలయ సిబ్బంది కూడా పోలీస్ స్టేషన్ కు చేరుకొని జూనియర్ లైన్ మెన్ కు మద్దతుగా నిలిచారు.

# రాష్ట్ర మంత్రి మైనార్టీల సమస్యలను పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 18 : రాయచోటి పట్టణంలోని మైనార్టీ డిగ్రీ కళాశాల కొరకు స్థానిక దిబ్బల బడి దగ్గర సుమారు 1.5 ఎకరం జాగా కేటాయించి అందులో భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం 14 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ప్రముఖ మైనార్టీ నేత, ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ చెప్పారు.కానీ ఇప్పటికీ ఆ నిధులు విడుదల చేయకుండా పేపర్ల వరకే పరిమితం అవడం జరిగింది. అక్కడ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, మాసాపేట నందు 2019వ సంవత్సరంలో మైనార్టీ సంక్షేమం కొరకు సుమారు 39 కోట్లతో మైనార్టీ గురుకుల పాఠశాల, మైనార్టీ బాలికల పాఠశాల కొరకు పనులు ప్రారంభించి పిల్లర్ల వరకే పరిమితం అవడం జరిగిందనిఆయనఅన్నారు. 2017 వ సంవత్సరం చంద్రబాబు ప్రభుత్వంలో ఓదివేడు రోడ్డులో సుమారు 5 ఎకరాలలో ఐటిఐ స్కూల్ మైనార్టీ బాలికల మరియు బాలుర వసతి గృహాలను ఏర్పాటు చేయుటకు సుమారు అయిదు కోట్ల వ్యయంతో భవనాలు నిర్మించి వదిలేసారని అన్నారు. కానీ ఇప్పటివరకు అక్కడఎటువంటివి ద్యాసంస్థలు ఏర్పాటు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మంగళవారం స్థానిక జామియా మసీదు కమిటీ సభ్యులు రవాణా శాఖ మంత్రిని సన్మానించిన సందర్భంగా మైనార్టీల ప్రధానమైన సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరడంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆడిటర్ మన్సూర్ అన్నారు. మైనార్టీల ప్రధాన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధవహించి పరిష్కరించుటకు మంత్రిసహకరించాలని ఆయన కోరారు.

# డయేరియా, డెంగీ, పెద్దల బి.సి.జి టీకాలపై అవగాహన



రాయల్ జర్నలిజం (నిమ్మనపల్లి) జులై 18 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు నిమ్మనపల్లి మండల లోని నిమ్మనపల్లి మసీదు వీధి, అగ్రహారంలలో డాక్టర్ రమేష్ బాబు పర్యవేక్షణలో ప్రజల కు స్టాప్ డయేరియా, డెంగీ వ్యతిరేక మాసోత్సావాలు, పెద్దల బి.సి.జి. టీకాల పై హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సోమ, గురు వారాలలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అర్హులైన 6 వర్గాలవారికి బి.సి.జి.టీకాలు వేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరు వర్గాల వారు తప్పనిసరి గా బి.సి.జి.సూది వేసుకోవాలని కోరారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా చేతులు శుభ్రత పాటించాలని, త్రాగు నీటిని కాచి చల్లార్చి త్రాగాలని, వ్యక్తిగత మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ అన్ని ఆరోగ్య, అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఓ.ఆర్.ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేయడం తెలిపారు. అనంతరం డెంగీ జ్వరాలు ప్రబలకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని, కిటికీలకు మెష్ కొట్టించుకోవాలని, ఇంటి పరిదరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. మరియు అర్హులైన వారికి బి.సి.జి. వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు దేవేంద్ర, ఎమ్.ఎల్.హెచ్.పి శశికళ, ఏ.ఎన్.ఎమ్. లీలారాణి, గాయత్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి వాహనాలపై దాడి హేయమైన చర్య

## రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి పోయాయి: మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 18 : ఎంపీ మిథున్ రెడ్డి వాహనాలపై దాడి హేయమైన చర్య అని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలచే ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యుడు పివి మిథున్ రెడ్డి పుంగనూరు పర్యటనలో భాగంగా దళితుడైన మాజీ ఎంపీ రెడ్డెప్ప స్వగృహానికి వెళ్తే టి డి పి కి చెందిన వందలాది మంది వచ్చి రాళ్ళ దాడిచేసి వాహనాలను ధ్వసం చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ వరుసగా జరుగుతున్న హత్యలు, దాడులు, ఆస్తుల ధ్వసం, కూల్చివేతల సంఘటనలు ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు జరగలేదన్నారు. ఈ పరిస్థితులను పోలీసులు వెంటనే చక్కదిద్దే భాద్యతను తీసుకుని అందరికీ రక్షణ కల్పించాలని ఆయన కోరారు. వినుకొండలో అందరూ చూస్తుండగానే వైఎస్ఆర్ సిపి నాయకుడు రషీద్ ను అతి కిరాతకంగా హత్యచేయడం, తదితర సంఘటనలను చూస్తే ఈ రాష్ట్ర పరిస్థితి ఎక్కడికి పోతుందోనని ఆయన ఆందోళన, ఆవేదనను వ్యక్తం చేశారు. నెల రోజులుగా వరుసగా పసిపిల్లలపై అత్యాచారాలు జరగడం చాలా దురదృష్టకరం, బాధాకరమన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు ముచ్చుమర్రిలో తొమ్మిదేళ్ల బాలిక అత్యాచారానికి గురై, హత్యకు గురైన బాలిక మృతదేహ ఆచూకీని ఇంతవరకు కనుగొనకపోవడం దారుణమన్నారు. తక్షణమే ఇటువంటి సంఘటనలను సరిదిద్ది, శాంతి భద్రతలను కాపాడి ప్రజల కోసం పనిచేసే విధంగా ప్రభుత్వం నిరూపించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి విన్నవించారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



రాయల్ జర్నలిజం ( రైల్వే కోడూరు ) జూలై 18 : రైల్వే కోడూరు ఓబులవారిపల్లె మండల కళాశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పన కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నామని ముక్కా విశాల్ రెడ్డి అన్నారు. గురువారం ఓబులవారిపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మొట్టమొదటి సరిగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, వారి తనయుడు ముక్కా విశాల్ రెడ్డి మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణానికి 12 లక్షలు రూపాయలు , గ్రౌండ్ లెవెలింగ్ కు 2 లక్షల రూపాయలు, స్టేజ్ కు నల్ల బండలు 3 లక్షల రూపాయలు , స్టేజికి రేకులు 2 లక్షల రూపాయలు వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శారద ప్రిన్సిపాల్ హరిత , ప్రసాద్ ,రమణ రాజు, జూనియర్ కళాశాల స్టాప్ మరియు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా జయంతి



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 18 : నల్ల జాతి సూరీడు నెల్సన్ మండేలా జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పివిసి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ స్ఫూర్తితో ఆఫ్రికా సూర్యుడుగా పేరుపొందిన మండేలా జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమానికి నడుం బిగించాడని, తన లక్ష్యసాధనకి ప్రారంభంలో ఆయన సాయుధ మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. ఫలితంగా మండేలా 27 సంవత్సరాల పాటు జైలు శిక్షను అనుభవించాడన్నారు. జైలు నుండి విడుదలైన తర్వాత మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారన్నారు. 1994లో దక్షిణాఫ్రికాకు నల్ల జాతికి చెందిన మొట్టమొదటి అధ్యక్షుడయ్యాడన్నారు. 1990లో మన దేశం మండేలాకు భారతరత్న ఇచ్చి గౌరవించిందని, 1993లో మండేలా నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారన్నారు. స్వేచ్ఛ, న్యాయం, ప్రజాస్వామ్యం, విలువల కోసం పోరాడిన మండేలా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, దుర్వాసులు నాయుడు, శంకర, శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ నాయక్, ఖదీర్ భాష, మహబూబ్ ఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం




రాయల్ జర్నలిజం ( రైల్వేకోడూరు ) జూలై 18 : పట్టణంలోని జన సైనికులతో కలిసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలను అలంకరించి, క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోపాలకృష్ణ స్వామి వారి కళ్యాణ మహోత్సవము



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 18 : భావపురి పట్టణ పురోహిత సంఘము ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిపే కార్యక్రమంలో భాగంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ గోపాలకృష్ణ స్వామి వారి కళ్యాణ మహోత్సవమును శ్రీకృష్ణ మందిరం రైలుపేట నందు శాస్త్రవుత్తంగా ఘనంగా నిర్వహించారు. పాడి పంటలు, సకాలంలో వర్షాలు పడాలని స్వామివారిని కోరుకున్నారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో భావపురి పట్టణ పురోహిత సంఘం గౌరవాధ్యక్షులు మేడూరి శ్రీరామ్మూర్తి,అధ్యక్షులు భువనగిరి వెంకట శాస్త్రి, కార్యదర్శి వల్లూరి ప్రసాద శర్మ, కోశాధికారి భీమ సురేష్, కూచిభట్ల శివ నాగ మాణిక్యం, భక్తులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సుధీర్ఘ మోటార్ సైకిల్ యాత్ర



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 18 : స్థానిక శ్రీ కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి,కేంద్ర, రాష్ట్రాలలోఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినందుకు అదే విధంగా బాపట్లలో శాసనసభ్యులుగా నరేంద్ర వర్మ అఖండ విజయం సాధించినందుకు గాను మాజీ కౌన్సిలర్ పులి వాసు, మంగళ పురి శ్రీనివాసరావులు బాపట్ల నుండి అయోధ్య, కాశి, త్రివేణి సంగమం 12 రోజులు ప్రయాణం, రాను పోను కలిసి 4 వేల కిలోమీటర్ల పైగా చేపట్టిన యాత్రను బాపట్ల శాసనసభ్యులు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరగాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నామన శివన్నారాయణ, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు, తోట నారాయణ, జిట్టా శ్రీనివాసరావు, చాప సోమయ్య, పులి శరత్ బాబు, స్థానికులు స్వాగతం పలికారు.

# వసతి గృహ విద్యార్థులకు శాశ్వత భవనాలను నిర్మించాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శివారెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 18 : రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20 నుంచి 30 తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వసతి గృహాల సందర్శనకు పిలుపునిచ్చినట్టు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. శివారెడ్డి అన్నారు .స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు మరియు విద్యార్థులతో కలిసి సందర్శనకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ గురుకుల హాస్టల్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాలలో హాస్టల్లో విద్యార్థుల దగ్గర నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ మూతపడ్డాయని మూతబడిన హాస్టల్స్ ను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహ విద్యార్థులకు శాశ్వత భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేక వసతి గృహాలు శిథిలా వ్యవస్థకు చేరుకుని వర్షాలు పడినప్పుడు గోడలు తడిసి ముట్టుకుంటే కరెంటు షాక్ తగిలే విధంగా ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయని వెంటనే వసతి గృహ విద్యార్థులకు శాశ్వత భవనాల నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వసతి గృహాల విద్యార్థులకు తాగడానికి తాగునీరు, మరియు మరుగుదొడ్లు కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. ఈ క్రమంలోనే జులై 20 నుండి 30వ తేదీ వరకు వసతి గృహాల సందర్శనకు పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బు, కోశాధికారి వినయ్ , నాయకులు లోకేష్, కుమార్ నాయక్, వాసుదేవ నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ రంగారావు వర్ధమాన నటులందరికీ ఆదర్శం



ఏలూరు, ,జులై 18 : తన విలక్షణ నటనతో తెలుగు చలన చిత్ర చరిత్రలో కళామతల్లి ముద్దబిడ్డగా ఎస్వీ రంగారావు అంచెలంచెలుగా ఎదిగిన తీరు వర్ధమాన నటులందరికీ ఆదర్శమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ప్రతినా యకునిగా రాణిస్తూనే, పాజిటివ్ పాత్రల్లో సైతం పరకాయప్రవేశం చేసి తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించిన దిట్ట ఎస్వీఆర్ అని కొనియాడారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు 50వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొని, ఎస్వీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నటనతో పాత్రలకు జీవం తీసుకువచ్చిన మహానటులు ఎస్వీఆర్ అని కొనియాడారు. అసామాన్య నటనతో ప్రేక్షకులను మెప్పించిన ఆయనకు అనేక అవార్డులు దక్కాయన్నారు. పాత్ర ఎటువంటిదైనా ఆ పాత్రకు న్యాయం చేసేలా నటించడం ఎస్వీఆర్‌లోని గొప్ప నటనకు నిదర్శనమన్నారు. అటువంటి గొప్ప నటుడికి మేనల్లుడినైనందుకు తాను గర్వపడుతున్నానని ఎమ్మెల్యే చంటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ మనవడు బాబాజీ, మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, ఎమ్మార్డీ బలరాం, పూజారి నిరంజన్, బెల్లపుకొండ కిషోర్, ఆర్ఎస్ఆర్ నాగేశ్వరరావు, దాకారపు రాజేశ్వరరావు, వీరమాచినేని చందు, కోలపల్లి ఉమాశంకర్, మారం అను, లంకపల్లి మాణిక్యాలరావు, పలువురు ఎస్వీఆర్ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 18 : మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రతినిత్యం చర్యలు తీసుకోవాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో మండల స్థాయి అధికారులతో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేగేశన నరెంద్రవర్మతో మండల స్థాయి అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై నరేంద్ర వర్మ సమీక్ష నిర్వహించారు. రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అవ్వాలని నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. మండలంలోని అన్ని స్థాయిల అధికారులు,



ప్రజాప్రతినిధులు ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజల అభివృద్ధికి దోహదపడాలన్నారు. గ్రామాలలో త్రాగు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం పై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, లేకుంటే తమ గమ్యస్థానాలకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఎం.డి.ఓ. విజయ్ శేఖర్,వివిధ శాఖల అధికారులు, పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎం.ఈ ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా షేక్ మస్తాన్ నిశ్చితార్థ వేడుకలు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 18 : పట్టణంలో లోని నారాయణ ఫంక్షన్ హాల్ నందు రాయల్ జర్నలిజం రిపోర్టర్ షేక్ ఖలీలుల్లా సోదరుడు షేక్ మస్తాన్ నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పుర ప్రముఖులు రిజిస్టర్ వ్యాపారవేత్త షేక్ లాలా బాయ్ మరియు అన్నమయ్య జిల్లా ఫుడ్ వేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అర్షద్ అహ్మద్ మరియు మొగల్ హుమాయున్, షేక్ షహమద్ హుస్సేన్, అబ్దుల్ హమీద్ అబ్దుల్, మొగల్ ఫర్నిచర్స్ అధినేత మొగల్ గౌస్ మొహుద్దీన్ భాష, రహమత్ అలీ ఖాన్, తదితరులు పాల్గొని వరుడుని ఆశీర్వదించారు.

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాలను తయారు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 18 : అన్నమయ్య జిల్లాలో వినాయక చవితికి మరియు దసరాకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాలను తయారు చేయకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, పర్యావరణ శాఖ అధికారులు, ఆర్ డి ఓ లు, మునిసిపల్ కమిషనర్లు, డిపిఓలతో కూడిన పర్యావరణ పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీవోలు, కమిషనర్లు మరియు డిపిఓ తమ పరిధిలో ఎక్కడెక్కడ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్నారు, ఎవరెవరు తయారు చేస్తున్నారు వంటి విషయాలపై కలెక్టర్ కు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో విగ్రహాలు తయారు చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చామని, ఎట్టి పరిస్థితులలో విగ్రహాలను పిఓపి తో తయారు చేయకూడదని, మట్టితోనే తయారు చేసేలా ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాయచోటి, మదనపల్లి, రాజంపేట, బి.కొత్తకోట, మునిసిపాలిటీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని ఆర్డీవోలకు మరియు మునిసిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై సంబంధిత చట్టాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. వినాయక చవితికి మరియు దసరాకు విగ్రహాలను మట్టితోనే తయారు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే ప్రజలందరూ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేవిధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాయచోటి మదనపల్లి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే రైల్వే కోడూరు ఆగవు ఇక్కడ రైళ్లు

## ముఖ్యమైన రైళ్లు ఆపాలి అంటూ బిజెపి నాయకులు డిమాండ్



రాయల్ జర్నలిజం ( రైల్వే కోడూరు ) జూలై 18 కోడూరు లోని రైల్వేస్టేషన్ లో బిజెపి రైల్వే కమిటీ సభ్యులు అధ్యక్షతన రైల్వేస్టేషన్ లో ఉన్న సమస్యలు ( డిజిటల్ బోర్డులు,పార్కింగ్, సి.సి కెమెరలు,లిఫ్ట్ సౌకర్యం) ప్రయాణికులకు అందుబాటులో ఉండాలని కోరుకుంటూ అలాగే హరిప్రియ ఎక్స్ప్రెస్, వాస్కోడిగామా, ముంబై మెయిల్, దాదర్ ఎక్స్ప్రెస్ రైళ్లు కోడూరు ప్రజలకు "స్టాపింగ్" కల్పించాలని రైల్వే స్టేషన్ మాస్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# హెల్మెట్ వినియోగంపై అవగాహణ ర్యాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 18 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ, బాపట్ల వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగం గురించి వన్ కే వాక్ ర్యాలీని నిర్వహించడం





జరిగింది. ఈ వన్ కే వాక్ ర్యాలీ సూర్యలంక రోడ్ లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభం అయ్యి గడియారం స్తంభం రోడ్డు నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు నిర్వహించడం జరిగింది. కె.పి బాలాజీ, చైర్మన్, మండల న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆరవ జిల్లా జడ్జి, బాపట్ల వారు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు. మోటార్ వాహనాల వలన జరిగే ప్రమాదాల్లో దాదాపు హెల్మెట్ లేని కారణాలు మరణాలు సంభవిస్తున్నాయని, ఈ మరణాలను నివారించడానికి హెల్మెట్ వాడకం ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనం ఇన్సూరెన్స్ లేకపోవడం వలన ప్రమాదాలలో మరణించిన వారికి నష్టపరిహారం అందటం లేదని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ వన్ కే వాక్ ర్యాలీలో జీ వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జి రుక్మిణి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, విన్నకోట సత్య ప్రసాద్, ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ బాపట్ల, ఆర్ సురేష్ డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివాసులు, బాపట్ల ట్రాఫిక్ పోలీసు వారు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# తరచుగా స్టార్టర్లు వైర్లు దొంగతనాలు

## ఎవరికి చెప్పుకోవాలి అంటున్నా రైతులు



రాయల్ జర్నలిజం ( కోడూరు ) జూలై 18 : కోడూరు మండలంలోని అనంత రాజంపేట పంచాయతీ నాన్ రాజ్ పోడు గ్రామంలో పంట పొలాల్లో ఉన్న శంకర్ రాజు అనే రైతు మోటార్ దగ్గర స్టార్టర్ మోటార్ వైరు దొంగతనం జరిగింది గతంలో కూడా ఆ చుట్టుపక్కల ఎంతోమంది రైతుల స్టార్టర్లు మోటార్ వైర్లు దొంగతనం చేయడం జరిగింది తక్షణమే దీనికి సంబంధించిన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా మంత్రి మండిపల్లికి సన్మానం..

రాయల్ జర్నలిజం (రాయచోటీ) జులై 18:అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలిస్తాం గవర్నమెంట్ ఆఫీసులలో ఎవ్వరు ఏ పనికి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జామియా మసీద్ వద్ద మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ముస్లిం మైనార్టీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడాతు రాయచోటి మత సామరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో రాయచోటి నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఎలక్షన్ ప్రచారంలో తాను ఇచ్చిన మాట ప్రకారం కొత్తపల్లిలో ముస్లిం మహిళల కోసం అత్యాధునిక వసతులతో మెటర్నటీ హాస్పిటల్, ముస్లిం మహిళా విద్యార్థి నీళ్ల కోసం మహిళా ప్రభుత్వ జూనియర్ కాలేజీని నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు,అలాగే కొత్తపల్లెలో బీడీ కార్మికులు కోసం ఏర్పాటు చేసిన %జుూ×% హాస్పిటల్ ను గత ప్రభుత్వం శ్రీకాంత్ రెడ్డి అవసరంలేని చోటికి మార్చారు అని మంత్రి మండిపల్లికి ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందిస్తూ హాస్పిటల్ ను కూడా కొత్తపల్లికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.. కొత్తపల్లిలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు..అంతేకాకుండా రాయచోటి నియోజకవర్గ ప్రజలు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాషా,



జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు పజిలీ ఇలాహి, ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్, మత గురువు గౌస్ మొయిద్దిన్, జామియా మసీదు కమిటీ సభ్యులు, రాహుల్ అమిధ్, జమితుల్మాయి హింద్ అధ్యక్షులు ఇందాద్, మియా జాన్, మూసా, హసన్ భాష, వతన్ నిషార్, ఖాదర్ హుస్సేన్, గయాజు భాష, జావీద్, యూసుఫ్, అబ్దుల్ ఖాదీర్, షగిర్ పెద్దు ఎత్తున పాల్గొన్నారు..

# అయితే ఏం చేద్దామంటావ్ పూరీ: కేసీఆర్!!



హైదరాబాద్ : ఛార్మి కౌర్ నిర్మాణంలో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వస్తున్న డబుల్ ఇస్మార్ట్ తాజాగా వివాదాల్లో చిక్కుకుంది. ఈ మధ్యకాలంలో పూరి జగన్నాథ్ ఏం చేసినా అందులో ఏదో ఒక వివాదమో, లేదా సినిమా డిజాస్టర్ కావడమో ప్రధానంగా కనిపిస్తున్నాయి. అయితే గతంలో సక్సెస్ సాధించిన ఓ సినిమా సీక్వెల్ గా మళ్లీ మరో సినిమాతో పూరి జగన్నాథ్ ముందుకు వస్తున్నారు. ఈ సినిమాలోనూ వివాదం చోటు చేసుకోవటం పూరీకి షాక్.

మార్ ముంత చోడ్ చింత పాట వివాదం

రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ విజయం సాధించిన విషయం తెలిసిందే. మళ్ళీ ఇప్పుడు ఇదే కాంబినేషన్లో వస్తున్న డబుల్ స్మార్ట్ సినిమా ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్న వేళ తాజాగా ఈ సినిమాలో విడుదలైన రెండవ లిరికల్ సాంగ్ మార్ ముంతా చోడ్ చింత వివాదంలో చిక్కుకుంది. ఇది తీవ్ర విమర్శలకు కూడా దారి తీసింది.

కేసీఆర్ డైలాగ్ పై మండిపడుతున్న బీఆర్ఎస్

ఈ పాట మధ్యలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ డైలాగ్ "అయితే ఏం చేద్దమంటవ్ మరి".. పెట్టడంతో దీనిపైన పెద్ద ఎత్తున దుమారం కొనసాగుతుంది. కల్లు దుకాణం వద్ద చిత్రీకరించిన ఈ పాటకు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ వాయిస్ ను ఉపయోగించడం ఆయనను అవమానించడమే అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు.

కేసీఆర్ డైలాగ్ తో తెలంగాణ కల్చర్ ను, తాగుడు సంస్కృతిగా చిత్రీకరించారు

డబుల్ ఇస్మార్ట్ సినిమాలో వివాదంగా మారిన పాటకు మణిశర్మ సంగీతం అందించగా, రాహుల్ సిప్లిగంజ్ పాడాడు. కాసర్ల శ్యామ్ ఈ పాటను రాశాడు. మాజీ సీఎం కేసీఆర్ డైలాగ్ ను బాధ్యత రహితంగా ఈ పాటలో వాడటం పైన తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ కల్చర్ ను, తాగుడు సంస్కృతిగా చూపించారని, కల్లు దుకాణం వద్ద ఉండే పాటలో కెసిఆర్ డైలాగ్ పెట్టడం క్షమించరాని తప్పిదమని మండిపడుతున్నారు.

పోలీసులకు ఫిర్యాదు, పూరీ ఇల్లు ముట్టడి హెచ్చరిక

తెలంగాణ మాజీ సీఎంను అందరూ కలిసి ఈ పాట ద్వారా అవమానించారని, పాటలో మాజీ సీఎం డైలాగ్ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఐటెం సాంగ్ నుంచి కేసీఆర్ డైలాగ్ ను తీసేయకపోతే పూరీ జగన్నాథ్ ఇల్లు ముట్టడిస్తామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇక తెలంగాణ మాజీ సీఎంను అవమానించారంటూ దీనిపైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్బీనగర్ డిసిపి కి ఫిర్యాదు చేశారు.

# చంద్రబాబు రాగానే ఢిల్లీకి పవన్! రేపటి టూర్ కారణమిదే..



అమరావతి : ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమదైన శైలిలో పనిచేసుకుపోతున్నారు. అయితే ఇరువురు కలిసి పనిచేస్తున్నారా అంటే కచ్చితంగా అవుననే సమాధానం వినిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం వారు చేసుకున్న పని విభజన కావొచ్చు లేదా వేర్వేరు పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటం లేదా మరేదైనా కావచ్చు. ఇలాంటి తరుణంలో ఢిల్లీ టూర్లకు సైతం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వేర్వేరుగానే వెళ్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్రంలో పెద్దల్ని కలిసి వచ్చారు. ఏపీకి సంబంధించిన పలు కీలక డిమాండ్లను వారి ముందు పెట్టి వచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సాయంపై వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. అయితే పొరుగున ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరహాలో డిప్యూటీ సీఎంను తీసుకెళ్లాల్సి ఉండగా.. చంద్రబాబు మాత్రం విడిగానే తనకు తాను ఢిల్లీ టూర్లకు వెళు తున్నారు. దీని వెనుక కారణాలపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వచ్చిన రెండు రోజులకు అంటే రేపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా హస్తిన టూర్ కు సిద్దమయ్యారు. రేపు ఢిల్లీలో కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగే సమీక్ష సమావేశంలో పవన్ తో పాటు ఇతర రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. ఇంటింటికి తాగు నీటిని అందించే జలజీవన్ మిషన్ పథకం రాష్ట్రంలో అమలవుతున్న తీరుపై ఈ సమావేశంలో పవన్ వివరించే అవకాశముంది. గతంలో పూర్తికాకుండా మిగిలిపోయిన పనులు, అసంపూర్ణంగా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి కార్యక్రమాలపైనా చర్చించనున్నారు. అనంతరం ఇతర కేంద్రమంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీంతో పవన్ టూర్ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ ముందు తోక తిప్పితే ఇలాగే ఉంటుంది, పాపం లాయర్ పరిస్థితి ?




తాడిపత్రి : ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీ గురించి కొత్తగా పరిచయం చెయ్యాల్సిన అవసరంలేదు. రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాలు తెలిసిన ప్రతి ఒక్కరికి తాడిపత్రి జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీ గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరంలేదు.

జేసీ దివాకర్ రెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చక్రం తిప్పారు.

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశంలో చేరిన జేసీ సోదరులు తరువాత కూడా వారి హవా కొనసాగించారు. అయితే వైసీపీ దెబ్బతో కొంతకాలం పాటు జేసీ బ్రదర్స్ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాడిపత్రిలో మరోసారి తెలుగుదేశం జెండా ఎగరవేసిన జేసీ క్నుటంబ సభ్యులు మరోసారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఫుల్ బిజీ అయిపోయారు. ఇప్పుడు తాడిపత్రిలో జేపీ అనుచరులు ధైర్యంగా తిరుగుతున్నారు.

కడప వైసీపీ లీడర్ కేసులో ట్విస్ట్, సీఐడీని రంగంలోకి దింపిన చంద్రబాబు, పిన్ టూ పిన్

గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనతో తమ ముందే తోక తిప్పిన కొందరు వైసీపీ నాయకులు, వైసీపీ సానుభూతి పరులతో పాటు పాటు కొంత మంది వ్యాపారుల మీద జేసీ బ్రదర్స్ కన్ను వేశారు. గతంలో జేసీ బ్రదర్స్ కేసులతో పాటు వారి కార్యకలాపాలు చక్కబెట్టిన ప్రముఖ న్యాయవాది శ్రీనివాసులు తరువాత తిన్నింటి వాసాలు లెక్కపెట్టి ఆయన చేతివాటం చూపించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో తాడిపత్రిలో జేసీ కుటుంబ సభ్యులు ఓడిపోవడంతో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. అంతవరకు టీడీపీలో జేపీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండే లాయర్ శ్రీనివాసులు పార్టీ మార్చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి దగ్గరకు వెళ్లి ఆయన సమక్షంలో వైసీపీలో చేరిన లాయర్ శ్రీనివాసులు తరువాత బహిరంగంగా జేసీ బ్రదర్స్ తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తల మీద అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనకు జేసీ ఫ్యామిలీతో పాటు టీడీపీతో ఎలాంటి సంబంధం లేదని, తనతో పాటు వైసీపీ నాయకుల జోలికి వస్తే ఈ భూమిమీద ఎవ్వడూ ప్రాణాలతో ఉండడని, నా గురించి జేసీ ఫ్యామిలీకి బాగా తెలుసు అని బహిరంగంగా మీడియా ముందు లాయర్ శ్రీనివాసులు నోరుపారేసుకున్నారు. ఇలా జేసీ ఫ్యామిలీకి వార్నింగ్ ఇచ్చారు. 2024లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాడిపత్రిలో జరిగిన గొడవలకు లాయర్ శ్రీనివాసులకు సంబంధం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాడిపత్రిలో టీడీపీ నుంచి పోటీ చేసిన జేసీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కావడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం కావడంతో జేసీ బ్రదర్స్ హవా మళ్లీ మొదలైయ్యింది. ఈ దెబ్బతో లాయర్ శ్రీనివాసులకు దడ మొదలైయ్యింది.

మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే మైండ్ బ్లాక్, ఈడీ, సిట్ దెబ్బ, హైదరాబాద్ బ్యాంకులో?

తాడిపత్రిలోని జేసీ ఇంటికి వెళ్లిన లాయర్ శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు. అయ్యా తప్పు జరిగిపోయింది, నన్ను మళ్లీ టీడీపీలో చేర్చుకోండి అంటూ ప్రాధేయపడ్డాడు. తాడిపత్రిలో ప్రజలు అందరి ముందు మమ్మల్ని నానా మాటలు మాట్లాడావని, టీడీపీ కార్యకర్తలను దూషించావని, నిన్ను టీడీపీలో చేర్చుకునే ప్రసక్తేలేదని, మర్యాదగా ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగానే లాయర్ శ్రీనివాసులకు చెప్పారు. జేసీ ప్రభాకర్ రెడ్డి బయటకు వెళ్లిపోవాలని చెప్పినా లాయర్ శ్రీనివాసులు మాత్రం ఆయన ముందు చేతులు జోడిచి నమస్కారం చేస్తూ తాను మీ వెంటే ఉంటానని, గతంలో తాను చేసిన తప్పులను పెద్దమనసుతో మర్నించాలని పదేపదే ప్రాదేయపడ్డాడు. సహనం కోల్పోయిన జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరులను పిలిచి రేయ్ వీడిని ఎత్తి బయటపడేయండి అని చెప్పారు. జేసీ అనుచరులు లాయర్ శ్రీనివాసులను భుజాల మీద ఎత్తుకుని వెళ్లి జేసీ ఇంటి గేటు బయటకు విసిరేశారు. జేసీ కుటుంబ సభ్యులతో మంచిగా ఉంటే ఆ మర్యాదేవేరు అని, వారితో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందని టీడీపీ కార్యకర్తలు అంటున్నారు. జేసీ కుటుంబ సభ్యులతో పెట్టుకుని నేడు ఎటూ కాకుండా పోయిన లాయర్ శ్రీనివాసులు పరిస్థితి అయోమయంగా మారిందని తెలిసింది. మమ్మల్ని నానా మాటలు మాట్లాడిన లాయర్ శ్రీనివాసులను టీడీపీలో చేర్చుకునే ప్రసక్తేలేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. మొత్తం మీద తాడిపత్రిలో రసవత్తర రాజకీయాలు మళ్లీ మొదలు కావడంతో ఇంతకాలం జేసీ ఫ్యామిలీతో పెట్టుకున్న వారికి ఆట మొదలైయ్యిందని తెలిసింది.

# సీఎం చంద్రబాబు సంపాదన 25 వేల కోట్లు?



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలనా పగ్గాలు చేపట్టిన నాటినుండి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పథకాల అమలు కోసం ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. చంద్రబాబు తలకు మించిన హామీలు ఇచ్చారని. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చారని ,చంద్రబాబు ఇస్తానని చెబుతున్న పథకాలు అమలు చేయాలంటే ఆర్బిఐనే ఏపీలో ఏర్పాటు చేయాలని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

ఆర్థిక శాఖపై చంద్రబాబు ఫోకస్

ఏపీలో సూపర్ సిక్స్ పథకాల అమలు సాధ్యం కాదని వైసీపీ నేతలు తేల్చి చెప్పిన విషయం కూడా అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి ఉన్న అవకాశాలపై ఫోకస్ పెట్టారు. రాష్ట్రానికి వస్తున్న ఆదాయం ఎంత? అవుతున్న ఖర్చు ఎంత? అనేదానిపై ఆర్థిక శాఖ అధికారులతో లెక్కలు పక్కాగా తెలుసుకున్నారు.

25 వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్

ప్రతి సంవత్సరం 25 వేల కోట్ల మేరకు లోటు బడ్జెట్ ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు లెక్క తేల్చారు. ప్రతి సంవత్సరం 50 వేల కోట్ల రూపాయలు అప్పులు చేయాల్సి ఉంటుందని అలా చేయగా మరో 25 వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ కనిపిస్తుందని వారు చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.

వైసిపి ప్రభుత్వం సంక్షేమానికి 70వేల కోట్ల ఖర్చు

ఏపీకి వస్తున్న ఆదాయంలో ముఖ్యంగా సామాజిక భద్రత పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు పోగా ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు భారీ ఎత్తున నిధులు వెచ్చించాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లింది. వస్తున్న ఆదాయానికి ఉన్న ఖర్చుకు అసలు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. గతంలో వైసిపి ప్రభుత్వం 70వేల కోట్ల రూపాయలను సంక్షేమానికి వెచ్చించినట్టు ఆర్థిక శాఖ ఇచ్చిన నివేదికలో పేర్కొంది.

అదనంగా 25 వేల కోట్లు కావాలన్న ఆర్థిక శాఖ

అయితే గతం కంటే చంద్రబాబు ఎక్కువ సంక్షేమ పథకాల హామీ ఇవ్వడంతో ఇప్పుడు సంక్షేమానికి 90 వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యే అవకాశం ఉందని ఆర్థిక శాఖ అధికారులు చంద్రబాబుకు చెప్పారు. సర్కార్ కి వచ్చే ఆదాయం పోగా, 50 వేల కోట్లు అప్పులు చేసిన ఇంకా మరో 25వేల కోట్ల రూపాయలు ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయడానికి అవసరమవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చంద్రబాబుకు వెల్లడించినట్లు సమాచారం.

ఆదాయంపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్

దీంతో చంద్రబాబు 25 వేల కోట్ల సంపద సృష్టించడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహిస్తే రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ ఆదాయం పెరుగుతుందని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఐరన్, సిమెంట్, ఇతర వ్యాపారాల ద్వారా పన్నుల రూపంలో సర్కారుకు కొంత ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

సంపద సృష్టిపై చంద్రబాబు ఫోకస్

అలాగే ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని, పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సంపదను సృష్టించడానికి కృషి చేయాలని చంద్రబాబు నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా సూపర్ సిక్స్ పథకాల అమలుకు మాస్టర్ ప్లాన్ వేస్తున్న చంద్రబాబు ఇందులో ఏ మేరకు సక్సెస్ అవుతారో వేచి చూడాలి.

# అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి భార్యకు తెలుగు మూలాలు: విశాఖతో లింక్ ఏంటి?



విశాఖ : అగ్రరాజ్యం అమెరికాలో ఎన్నికల వేడి రాజుకుంది. ప్రచార తీవ్రత పెరిగింది. అధికారంలో ఉన్న డెమొక్రాట్లు, ప్రతిపక్ష రిపబ్లికన్లు దేశవ్యాప్తంగా ర్యాలీలకు శ్రీకారం చుట్టాయి. వచ్చే అయిదు నెలలపాటు అమెరికాలో అధ్యక్ష ఎన్నికల కోలాహలం నెలకొనబోతోంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ల తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి రేసులో నిల్చున్నారు. మూడోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. 2015 నాటి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. 2019లో జో బైడెన్ చేతిలో ఓడిపోయారు. ఇప్పుడు మళ్లీ బైడెన్‌పై పోటీకి దిగారు. ఉపాధ్యక్ష అభ్యర్థిని కూడా ప్రకటించింది రిపబ్లికన్ పార్టీ. ఓహియో సెనెటర్ జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ఖరారు చేసింది. డొనాల్డ్ ట్రంప్ రన్నర్- మేట్‌గా ప్రకటించింది. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో నిర్వహించిన నేషనల్ కన్వెన్షన్ సందర్భంగా ఉపాధ్యక్ష అభ్యర్థి జేమ్స్ డేవిడ్ వెన్స్ పేరును అధికారికంగా ప్రకటించింది. జేడీ వాన్స్ భార్య.. ఉషా చిలుకూరి వాన్స్. భారత సంతతికి చెందిన మహిళ. ఆమెకు తెలుగు మూలాలు ఉండటం చర్చనీయాంశమైంది. విశాఖపట్నం, కృష్ణా జిల్లాల్లో ఇప్పటికీ ఆమెకు బంధువులు ఉన్నారు. విశాఖలో నివసిస్తోన్న ప్రొఫెసర్ శాంతమ్మకు మనవరాలి వరుస అవుతారు. శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి తమ్ముడు రామశాస్త్రి కుమార్తెనే ఉషా చిలుకూరి. ఆమెకు కృష్ణాజిల్లా ఉయ్యూరులో బంధువులు ఉన్నారు. తాత చిలుకూరి రామ్మోహన్ రావు కుటుంబం ఉయ్యూరులో ఉంటోంది. చిలుకూరి రామశాస్త్రి చాలాకాలం పాటు చెన్నైలో నివసించారు. ఐఐటీ- చెన్నైలో చదువుకున్నారు. కొంతకాలం అక్కడే ప్రొఫెసర్‌గా పని చేశారు. అనంతరం భార్య బాలాత్రిపుర సుందరితో కలిసి అమెరికా వెళ్లిపోయారు. రామశాస్త్రి- బాలా త్రిపురసుందరి దంపతులకు 1986 జనవరి 6వ తేదీన కాలిఫోర్నియా శాన్‌డియాగోలో ఉషా చిలుకూరి జన్మించారు. ఆమె చెల్లెలు శారద ఇప్పటికీ చెన్నైలో నివాసం ఉంటోన్నారు. ఉషా చిలుకూరి వృత్తిరీత్యా అడ్వొకేట్. యేల్ యూనివర్శిటీ బ్యాచిలర్ డిగ్రీ, కేంబ్రిడ్జి యూనివర్శిటీలో ఎంఫిల్ పూర్తిచేశారు. గేట్స్ కేంబ్రిడ్జి స్కాలర్‌షిప్ కింద ఆమె ఎంఫిల్ చదివారు. 2014లో జేడీ వెన్స్‌ను పెళ్లాడారు. వారిది లవ్ మ్యారేజ్. రోమన్ క్యాథలిక్ అయిన జేడీ.. యేల్ యూనివర్శిటీలో చదువుకుంటోన్నప్పుడు ఆమెకు పరిచయం అయ్యారు. వారికి ఇవాన్, వివేక్, మిరాబెల్ అనే పిల్లలు ఉన్నారు.

# కేసీఆర్ తో పోలిస్తే నువ్వెంత?



హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లోపు రుణాలు ఉన్న వారి రుణమాఫీ జరగనున్న నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ రెడ్డి పై సంచలన ఆరోపణలు చేశారు.

రేవంత్ సర్కార్ పై సంచలన ఆరోపణలు

రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టిన కేటీఆర్ రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే ఏడువేల కోట్లు రుణమాఫీకి దారి మళ్ళించారని సంచలన ఆరోపణలు చేశారు. రైతుబంధు నిధుల నుంచి కొంత డబ్బు విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్టు కేటీఆర్ వ్యాఖ్యానించారు.

పావు వంతు రైతులకే రుణమాఫీ

ఇక లక్ష రూపాయల లోపు రుణమాఫీ పైన కూడా రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేసిన కేటీఆర్ 40 లక్షల మందికి పైగా రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే, కేవలం 11 లక్షల మందిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018 బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసిఆర్ సర్కార్ రుణమాఫీ తో పోలిస్తే ప్రస్తుతం పావువంతు రైతులకు మాత్రమే రుణమాఫీలో అర్హత కల్పించారని కేటీఆర్ ఆరోపించారు.

గత ప్రభుత్వ రుణమాఫీ లెక్కలు చెప్పిన కేటీఆర్

2018 లో 37 లక్షల మందికి 19,198 కోట్ల రూపాయల అంచనాతో లక్షలోపు రుణమాఫీ చేసినట్టు కేటీఆర్ పేర్కొన్నారు. 2014లో 16 వేల 144 కోట్ల రూపాయలు 35 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చడానికి నాటి కేసీఆర్ సర్కారు వెచ్చించిందని కేటీఆర్ స్పష్టం చేశారు. దాంతో పోలిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తో పోలిస్తే నువ్విచ్చింది ఎంతో చెప్పాలన్నారు.

కేటీఆర్ డిమాండ్

మేనిఫెస్టోలో ప్రకటించిన దానికి ప్రస్తుతం చేస్తున్న దానికి చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్న కేటీఆర్, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నట్టు రైతులకు హామీ ఇచ్చిన రెండు లక్షల వరకు ఉన్న పంట రుణాలు అన్ని వెంటనే మాఫీ చేయాలని అర్హులైన అందరూ రైతులకు రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రైతుబంధు నిధులనే దారి మళ్లించారు: కేటీఆర్

హైదరాబాద్: రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు.

# విశాఖపట్నంకు ముఖ్య సూచన చేసిన కేంద్రం



విశాఖపట్నం : సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రతిరోజు నడుస్తున్న గరీబ్ రథ్ ఎక్స్ ప్రెస్ కు సంబంధించి రైల్వే శాఖ అధికారులు శుభవార్తను చెప్పారు. ఇప్పటివరకు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నడుస్తున్న ఈ రైలుకు ఇకనుంచి లింక్డ్ హాఫ్ మన్ బుష్ (%ాఎదీ%)బోగీలను ఏర్పాటు చేశారు. ఈ బోగీలతో ప్రయాణించడంద్వారా ప్రయాణికులకు జర్నీలో ఎటువంటి కుదుపులు ఎదురుకావు. పాతబోగీలతో ప్రయాణిస్తున్న ప్రతిసారీ సమస్యలు ఎదురవుతుండటంతో వీటిని మారుస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

ప్రయాణంలో కుదుపులు ఉండవు

సికింద్రాబాద్ నుంచి బయలుదేరే రైలుకు ఈనెల 22 నుంచి, విశాఖపట్నం నుంచి బయలుదేరే రైలుకు 23వ తేదీ నుంచి కొత్త బోగీలు అందుబాటులోకి వస్తాయి. మొత్తం 18 థర్డ్ ఏసీ బోగీలుంటాయి. ఒక్కో బోగీలో 83 బెర్త్ లు ఉంటాయి. ప్రస్తుతం ఐసీఎఫ్ బోగీల్లో 72 బెర్త్ లే ఉన్నాయి. ప్రయాణికుల నుంచి డిమాండ్లు ఎక్కువగా వస్తుండటంతో మిడిల్ బెర్త్ లను ఏర్పాటు చేశారు. ఒక్కో బోగీకి 11 అదనపు బోగీల చొప్పున 18 బోగీలద్వారా 181 అదనపు బెర్త్ లు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రతిరోజు రాత్రి 8.40 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి తర్వాతరోజు ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

అన్నీ ఎరుపు రంగులోనే

ఐసీఎఫ్ బోగీలన్నీ ఆకుపచ్చ రంగులో ఉండేవి. ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న బోగీలు ఎరుపు రంగులో ఉంటాయి. దేశవ్యాప్తంగా అన్నీ ఏసీ బోగీలతో గిరభ్ రథ్ పేరుతో వివిధ నగరాల మధ్య తిరుగుతున్నప్పటికీ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ కు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య తిరుగుతున్న గరీబ్ రథ్ కు మాత్రం విపరీతమైన ఆదరణ పొందుతోంది. మిగతా రైళ్లకు మాత్రం ఇంత ఆదరణ లేదు. ఈ మార్గంలో నిత్యం రైళ్లకు డిమాండ్ ఎక్కువ ఉండటంతో వందే భారత్ రైళ్లను కూడా రెండు రైళ్లు తిప్పుతున్నారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ కు ఉదయం ఒకటి, మధ్యాహ్నం ఒకటి బయలుదేరుతున్నాయి.

# తిరుమల హెూటల్స్ కు ఈవో టెన్షన్!!

తిరుమల : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల ప్రక్షాళనకు నడుము బిగించిన విషయం తెలిసిందే. తిరుమలను ప్రక్షాళన చేసేందుకు సమర్ధ అధికారులను నియమించిన చంద్రబాబు తిరుమలలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా టీటీడీని గాడిలో పెట్టాలని సూచించారు.

అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న టీటీడీ ఈవో

ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలిసారి తిరుమలకు వెళ్ళిన సమయంలో కూడా చంద్రబాబు తిరుమల నుండే ప్రక్షాళన షురూ చేస్తున్నట్టు చెప్పారు . అందులో భాగంగా టిటిడి ఈవోగా సమర్ధ అధికారి జే. శ్యామలారావును నియమించారు. ఇక ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తిరుమలలో సంచలన నిర్ణయాలు తీసుకుంటూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు.

తిరుమలలో గాడి తప్పిన పాలనను మళ్లీ ట్రాక్ ఎక్కించే

నిత్యం తనిఖీలతో హడావిడి చేస్తున్నారు. మారు వేషంలో వెళ్లి షాపులలో అధిక ధరల పైన నిఘా పెడుతున్నారు. తిరుమలకు వచ్చే భక్తులను దళారీల మోసం నుంచి కాపాడడం పైన శ్రద్ధ పెడుతున్నారు. తిరుమలలో గాడి తప్పిన పాలనను మళ్లీ ట్రాక్ ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు టిటిడి ఈవో జే శ్యామల రావు. ఇందులో భాగంగా నేడు నిర్దేశించిన ధరల కన్నా అధిక రేట్లకు శ్రీవారి భక్తులకు వస్తువులను విక్రయిస్తే అలాంటి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు

తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె.శ్యామలారావు తిరుమలలో ఈరోజు ఫుడ్ సేఫ్టీ అధికారులతో



కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కౌస్తుభం రెస్టారెంట్ లో తనిఖీలు చేసి నిబంధనలు ఏమాత్రం పాటించకపోవడంతో హెూటల్ కిచెన్ మూసివేయించారు. అలాగే నిషేధిత ఫుడ్ కలర్స్, టేస్టింగ్ సాల్ట్, ...రేషన్ బియ్యం, పాడైన కూరగాయలు, ముడిసరుకులు ఉండడాన్ని గమనించారు. హెూటల్ యాజమాన్యంపై ఈవో సీరియస్ అయ్యారు.

ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ల్యాబ్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చాం

ఈ సందర్భంగా టీటీడీ ఈఓ పాత్రికేయులతో మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ల్యాబ్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రైవేటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, హెూటల్స్ లో ఆహార విక్రయాలపై నిరంతరం పరిశీలన కొనసాగిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల ఆరోగ్యం కోసం నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత హెూటల్స్ నిర్వాహకులపై ఉందన్నారు.

# విద్యార్థులకు అలర్ట్.. ఇకనుంచి ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ పరీక్షలు..



అమరావతి : విద్యార్థులకు ముఖ్య గమనిక.. ఇకనుంచి ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ పరీక్షలను నిర్వహించేందుకు గతకొంతకాలంగా కేంద్ర విద్యాశాఖ కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా ఈ నూతన విధానంపై మరో కొత్త ఆప్డేట్ను కేంద్ర విద్యాశాఖ అందించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలుచేసేలా ప్రణాళికలు వేయాలని సీబీఎస్ఈని కోరింది. సీబీఎస్ఈ పదోతరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలు ఇకనుంచి ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే పన్నెండో తరగతి పరీక్షలపై త్వరలోనే ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మార్చి నెలలో ఒకసారి, జూన్ నెలలో రెండోసారి సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. సీబీఈఎస్ఈ పరీక్షలు ఏడాదిలో రెండుసార్లు నిర్వహించే అంశంపై నిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సీబీఎస్ఈ విస్తృత సంప్రదింపులు జరిపింది. అందులో సెమిస్టర్ విధానంపై చర్చలు జరగగా, దానిపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఇప్పటిలాగే ఫిబ్రవరిలో, మార్చిలో 12వ తరగతి బోర్డు పరీక్షలు నిర్వహించి, అనంతరం జూన్లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సిఫార్సులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం పన్నెండో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి, మార్చి నెలలో సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు జరుగుతున్నాయి. మేలో ఫలితాలను విడుదల అవుతున్నాయి. అనంతరం విద్యార్థులు ఏదైనా ఒక సబ్జెక్టులో మార్కులను పెంచుకునేందుకు 'సప్లిమెంటరీ పరీక్షలు' రాయొచ్చు. పాస్ కాని 'కంపార్ట్మెంట్' విద్యార్థులకు ఇక సప్లిమెంటరీ రాసే అవకాశముంది.

త్వరలోనే అధికారిక ప్రకటన..

ఒకవేళ నూతన విద్యా విధానం అమల్లోకి వస్తే మాత్రం మార్చిలో పరీక్షలు రాసిన విద్యార్థులు జూన్లో మరోసారి అన్ని పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. అయితే, అది పూర్తిగా విద్యార్థుల ఇష్టంతోనే ఆధారపడి ఉంటుంది. కానీ, అది తప్పనిసరేం కాదట. ఇక, రెండోసారి రాసే పరీక్షల్లో అన్ని పరీక్షలు కాకుండా తమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో రెండో పరీక్షలు కూడా రాసుకునే అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.

# పిల్లల ప్రాణాలు తీసే కొత్త వైరస్: లక్షణాలు ఇవే: ఈ మూడు రాష్ట్రాల్లో వ్యాప్తి..

అమరావతి : భారత్తో పాటు ప్రపంచ దేశాలను సుమారు మూడు సంవత్సరాల పాటు గడగడలాడించింది.. ప్రాణాంతక కరోనా వైరస్. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది దీని బారిన పడ్డారు. అదే సంఖ్యలో మరణించారు. వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తరువాత దీని తీవ్రత తగ్గింది. అంతే తప్ప పూర్తిగా మటుమాయం కాలేదు. ఈ పరిస్థితుల్లో మరో కొత్త వైరస పుట్టుకొచ్చింది. గుజరాత్లో వ్యాప్తి చెందుతోంది. రోజురోజుకూ విస్తరిస్తోంది. పొరుగునే ఉన్న మధ్యప్రదేశ్, రాజస్థాన్లకూ పాకింది. చండీపురా వైరస్గా దీన్ని గుర్తించారు. ఇప్పటివరకు ఒక్క గుజరాత్లోనే 13 మంది మరణించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్లల్లో ఒకరు చొప్పున మృతిచెందారు. 29 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్- ఎక్కువగా పిల్లలకు సంక్రమిస్తోండటం ఆందోళనకరంగా పరిణమించింది. మృతుల్లో కూడా అందరూ చిన్న పిల్లలే. గుజరాత్లోని సబర్కాంత-4, ఆరావలి- 4, మహీసాగర్- 1, ఖేడా- 1, మెహసానా- 2, రాజ్కోట్- 1, సురేంద్రనగర్ 2, అహ్మదాబాద్- 1, పంచమహల్- 2, గాంధీనగర్- 4, జామ్నగర్- 2, మోర్బీ- 3ల్లో కేసులు నమోదయ్యాయి. రాజస్థాన్లోని ఉదయ్పూర్- 2, మధ్యప్రదేశ్లోని ధార్- 1 కేసు వెలుగులోకి వచ్చింది. 1964లో తొలిసారిగా మహారాష్ట్రలో ఈ వైరస్ కనిపించింది. అక్కడి చండీపురాలో దీన్ని గుర్తించారు. అందుకే దీనికి ఆ పేరే పెట్టారు. అప్పట్లోనూ పెద్ద ఎత్తున మరణాలు నమోదయ్యాయి. ఆ తరువాత మళ్లీ దీని జాడలేదు. ఇప్పుడు గుజరాత్లో ఆందోళనరకంగా విస్తరిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీన్ని కట్టడి చేయడానికి గుజరాత్ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటోంది. ఇదొక ఆర్ఎన్ఏ వైరస్. వెసిక్యులర్ వైరస్గా పిలుస్తారు. రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినది. రేబిస్ కూడా ఈ కుటుంబానికి చెందినదే. ప్రధానంగా ఫ్లెబోటోమైన్ శాండ్ఫ్లైస్, పేలు, దోమల ద్వారా ఇది వ్యాపిస్తుంది.

# ఇంజినీరింగ్ ఫీజుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. కనీస ఫీజు రూ. 43వేలు..



అమరావతి : ఇంజినీరింగ్ విద్యార్థులకు ముఖ్య గమనిక... ఇంజనీరింగ్ కనీస ఫీజుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు కనీస ఫీజును ప్రభుత్వం రూ. 43 వేలకు పెంచింది. గత ప్రభుత్వం హాయాంలో ఫీజులు తగ్గింపుపై కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే.. ఈ నేపథ్యంలో రూ. 45వేలు ఇవ్వాలని కళాశాలల యాజమాన్యాలు కోరగా, రూ. 43 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం ఫీజులు తగ్గించడంతో కళాశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించాయి. దీంతో ధర్మాసనం 2023 జూన్లో ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిటీ సిఫారసు చేసిన ఫీజులను అమలు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో చర్చల అనంతరం కనీస ఫీజు రూ. 43వేలుగా ఖరారైనట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 7వ తేదీన కనీస ఫీజు రూ. 40 వేలుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం మొదట ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ ఉత్తర్వుల ప్రకారమే కౌన్సెలింగ్లో కళాశాలల ఫీజులను పెట్టారు. సీట్లు కేటాయించడానికి ఒక రోజు ముందు ఏపీ ప్రభుత్వం ఇంజినీరింగ్ కనీసం ఫీజును రూ. 43 వేలు చేసేందుకు అంగీకరించింది. దీంతో కౌన్సెలింగ్లో ఫీజులను మార్పు చేశారు. ఇంజినీరింగ్ సీట్లు పొందిన అభ్యర్థులకు ఇచ్చిన లేఖల్లో కనీస ఫీజు రూ. 43వేలుగా ఏపీ ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు ఇంజినీరింగ్ కళాశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తుండటంపై ఇటు విద్యార్థుల్లో అటు తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.రాష్ట్రంలో 210 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా అందులో దాదాపుగా 8 ఇంజినీరింగ్ కళాశాలల్లో రూ.లక్షకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం.భీమవరంలోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫీజు రూ. 1.03 లక్షలుగా ఉన్నట్లు తెలుస్తోంది.విశాఖపట్నంలోని గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ్ కాలేజ్, పీవీపీ సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరంలోని ఎస్ఆర్కేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్,గుంటూరులోని ఆర్వీఆర్ %ుడ% జేసీ ఇంజినీరింగ్ కాలేజ్లలో రూ లక్షకు పైగా ఫీజులున్నాయని సమాచారం.అయితే ఇందులో ట్యూషన్ ఫీజ్, ఐడీ కార్డు,మెడికల్ ఫీజు, ఇంటర్ కాలేజ్ లేదా ఇంటర్ యూనివర్శిటీ స్పోర్ట్స్, గేమ్స్ మరియు కల్చరల్ మీట్ ఫీజ్,కంప్యూటర్ ఇంటర్నెట్ ఫీజు,కాలేజ్ మ్యాగజీన్తో పాటు ఇతరత్ర ఖర్చులన్నీ ఇదే ఫీజులోకి వస్తాయి.

# ఏపీ కూటమి పాలనలో కేంద్రం జోక్యం?

పల్నాడు : పల్నాడు జిల్లా వినుకొండలో వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు షేక్ రషీద్ దారుణ హత్య.. కలకలం రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతోంది. దీనిపై వైఎస్ఆర్సీపీ జాతీయ స్థాయి ఉద్యమానికి పూనుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్లనుంది. వైఎస్ఆర్సీపీ నాయకుడు రషీద్ను వినుకొండలో తెలుగుదేశం పార్టీకి చెందిన జిలానీ నడిరోడ్డుపై నరికి చంపాడు. చేతులు నరికాడు. మెడపై పలుమార్లు కత్తితో నరికాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఈ దాడిలో రషీద్ చేతులు తెగిపోయాయి. మెడపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మరణించారు. దీనిపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందంటూ మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించట్లేదంటూ విమర్శించారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా పల్నాడు జిల్లాకే చెంది గురజాల వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నెలన్నర రోజుల్లో దాడలు యథేచ్ఛగా సాగుతున్నాయని అన్నారు. అత్యాచారాలు, హత్యలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని మహేష్



రెడ్డి చెప్పారు. వినుకొండ హత్యోదంతం దీనికి నిదర్శనంగా అభివర్ణించారాయన. శాంతి భద్రతలు మటుమాయం అయ్యాయని, ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం ఏ మాత్రం పట్టింపుధోరణి లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ నెలన్నర రోజుల్లో మూడు అత్యాచారాలు, 31 హత్యలు, టీడీపీ వేధింపుల వల్ల 35 ఆత్మహత్యలు సంభవించాయని కాసు మహేష్ రెడ్డి వివరించారు. మూడు నుంచి నాలుగు వేల వరకు దాడులు జరిగాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వం డస్ట్బిన్లో పడేసిందని, నారా లోకేష్ చెప్పిన రెడ్ బుక్ను అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కాసు మహేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రషీద్ హత్యకు పాల్పడిన వారిని వదలకూడదని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# 18 లక్షల జాబ్స్.. అభ్యర్థులు కరువు!



న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగం తీవ్రంగా ఉందని వార్తల్లో చూస్తున్నాం. పదుల సంఖ్యలో ఉద్యోగాలకు వేల సంఖ్యలో అభ్యర్థులు వస్తుండటం గమనిస్తున్నాం. అయితే ఆర్థిక సేవల రంగంలో మాత్రం సరైన అభ్యర్థుల్లేక లక్షల్లో జాబ్స్ ఖాళీగా ఉ ?న్నాయి. గత ఏడాది ఆర్థిక సేవల రంగంలో దాదాపు 18 లక్షల ఉద్యోగాలు అభ్యర్థులు లేక ఖాళీగా ఉండిపోయాయని, దీంతో ఆ రంగం నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందని ఎఫ్పీఎస్బీ ఇండియా (ఫైనాన్షియల్ ప్లానింగ్ స్టాండర్డ్స్ బోర్డ్) ఉన్నతాధికారిని ఉటంకిస్తూ వార్తా సంస్థ పీటీఐ నివేదించింది. ఆర్థిక సేవల రంగంలో దాదాపు 6,000 మందికి ఉపాధి కల్పిస్తున్న గాంధీనగర్లోని గిఫ్ట్ సిటీ వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో దాదాపు 1.5 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని ఎఫ్పీఎస్బీ ఇండియా సీఈవో క్రిషన్ మిశ్రా పీటీఐకి తెలిపారు. "గత సంవత్సరం, కేంద్ర ప్రభుత్వ నేషనల్ కెరీర్ సర్వీసెస్ పోర్టల్ అందించిన డేటా ప్రకారం, భారత్ ఆర్థిక సేవలలో 46.86 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. వాటిలో 27.5 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ అయ్యాయి. 18 లక్షల ఉద్యోగాలకు అభ్యర్థులు లేరని చూపిస్తోంది. ఉద్యోగాలు ఉన్నాయి. కానీ వాటికి తగిన సామర్థ్యం కలిగిన అభ్యర్థులు లేరు" అని మిశ్రా అన్నారు. "బ్యాంకులు, బీమా కంపెనీలు, బ్రోకరేజ్ సంస్థలు, మ్యూచువల్ ఫండ్ కంపెనీలకు ఎల్లప్పుడూ శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుంది. మీరు ఆన్లైన్ జాబ్ సెర్చ్ చేస్తే, ప్రస్తుతం ఉన్న సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్ (%జఫీ%) నిపుణులకు 40 రెట్లు అధికంగా ఉద్యోగఖాళీలున్న విషయం తెలుస్తుంది"అని పేర్కొన్నారు. ప్రస్తుతం, ప్రపంచవ్యాప్తంగా 2.23 లక్షల మంది సీఎఫ్పీ నిపుణులు ఉండగా భారత్లో 2,731 మంది మాత్రమే ఉన్నారు.

# ఐసీసీ ఛైర్మన్గా జై షా.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్!

న్యూఢిల్లీ : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి జై షా.. అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి (ఐసీసీ) ఛైర్మన్గా పదవి చేపడతాడా? అని ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. శుక్రవారం (జులై 19) కొలంబోలో జరగనున్న ఐసీసీ వార్షిక సమావేశం (ఏజీఎం)లో ఈ విషయంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. జులై 19 నుంచి 22 వరకు ఐసీసీ సమావేశాలు జరగనున్నాయి. ఐసీసీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్లో మూడు స్థానాలకు వార్షిక సమావేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలానే ఐసీసీ కొత్త ఛైర్మన్ గురించి, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్కు భారత్ వెళ్తుందా? అనే విషయాలపై చర్చ సాగనుంది. ప్రస్తుతం న్యూజిలాండ్కు చెందిన గ్రెగ్ బార్క్లే ఐసీసీ ఛైర్మన్గా ఉన్నారు. 2025 వరకు అయనను కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. ఒకవేళ జై షా పోటీ చేస్తే ఏకగ్రీవంగా ఎన్నికవుతాడు. జై షా ఐసీసీ ఛైర్మన్ అయితే.. బీసీసీఐ అధ్యక్ష పదవికి లైన్ క్లియర్ అవుతుంది. బీసీసీఐ రూల్స్ ప్రకారం.. ఓ వ్యక్తి 6 ఏళ్ల పాటు



మాత్రమే వరుసగా పదవిలో కొనసాగే ఛాన్స్ ఉంది. ఇప్పటికే చాలా ఏళ్లుగా బీసీసీఐ కార్యదర్శిగా ఉంటున్నారు. కాబట్టి జై షా తప్పక విరామం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఐసీసీ ఛైర్మన్గా జై షా బాధ్యతలు అందుకుంటే.. 2028లో బీసీసీఐ అధ్యక్ష పదవి అందుకోవడానికి అతనికి లైన్ క్లియర్ అవుతుంది.

# Justin Trudeau says he thinks about quitting his 'crazy job' daily

Canadian Prime Minister Justin Trudeau admitted that he thought of quitting his "crazy job" every day, but he "couldn't be the man I am and give up the fight at this point" and assured of remaining in office until the next general election in 2025.Trudeau's remarks come as he has been facing unfavourable polls for months, while his rival from the opposition Conservative Party Pierre Poilievre taking a commanding lead ahead of the election which is scheduled to be held by October 2025.Trudeau, who assumed office in November 2015, is now facing a daunting task of securing the trust of millions of Canadians to pull off a fourth election victory.While replying to a query about his political future during an interview with French broadcaster Radio-Canada on Friday, the 52-year-old Trudeau said, "I think about quitting every day. It's a crazy job I'm doing, making personal sacrifices... Of course, it's super tough. It's super boring at times.""If I didn't doubt what I do almost every day, I wouldn't be human," he said, adding, "I could not be the man I am and abandon the fight at this point."While assuring to remain in office until the next national election, Trudeau said, Democracies are under attack around the world with extreme populism. I entered politics to be there for this fight. Not to be popular, not for personal reasons. I want to serve, and I know that I have something to offer."The choice that Canadians will make, in a year in the elections, will be so fundamental."One of the key issues where the opposition Conservatives are giving the ruling Liberals a fight is the axing of a planned increase to the carbon tax, a key climate initiative introduced by the Trudeau government slated to come into force in April.While reiterating that he would move forward with the hike despite opposition from seven provinces, the Prime Minister said, "Yes, I will maintain this increase for the very good reason that the 3 cents per litre (of fuel) that it costs more, we reimburse it to eight out of 10 families in the regions where we have this programme.""It is a measure that not only fights climate change and encourages innovation and improvements in our emissions, but also puts more money in the pockets of eight out of 10 families across the country...

# 'It's Not Jaishankar's View, I Express Mood of The Country'

NEW DELHI (**ROYAL JOURNALISM**): In a newly released podcast, External Affairs Minister S Jaishankar has outlined the country's 'clear' foreign policy choices made by the Narendra Modi government which have been pivotal in navigating India's interests amid issues like the Ukraine conflict.In an interview released on Thursday, influencer Raj Shamani asked Jaishankar what has prompted "new India's" firm stance - including the purchase of Russian crude - while dealing with world powers on the global stage. "We could have bought the Russian oil clandestinely. We could have said something and could have done something. It would not have been maintainable," the minister said, while interacting with Shamani who has over two million subscribers on YouTube.Russia has been a longstand ing and time-tested partner for India, with defence ties with Moscow being a key pillar of New Delhi's foreign policy. Historically, Russia was a minor exporter of fuel to India but Delhi began boosting shipments after the start of the Ukraine war in Feb ruary 2022. While expanding trade with Moscow, New Delhi consistently called for "complete cessation of all hostilities". On the issue of Russ ian oil imports, India has also maintained that it will continue to take calls based on its national interest.

**'We are a big country'**

The external affairs minister asserted that a country like India should take a clear stand on issues like the Russian oil trade, which is key for the country's energy security. "Today, we are a big country. We are the fifth-largest economy and we are the most populous country. We are looking at a great future ahead. You cannot rise without being clear," he added.In the podcast, the external affairs minister said that when he sits with foreign governments, he explains to them, the adverse impact of sanctions on Russian oil exports and highlights India's



role in stabilising the global market. "Let's say If we would not have bought Russian gas or oil. What would have happened to the global market? We did you guys a favour by buying Russian crude. We have actually stablised the market," he added.

**'Mood of the country'**

Further explaining the question on what has prompted India's firm stand on the Ukraine conflict, Jaishankar said, "When you have a team like this, under a Prime Minister like this (Narendra Modi), one tends to internalise this. When the appropriate time comes, you express it (India's view)," he said. "People may say I said that I said it. But I expressed what is actually the mood of the country. This is not Jaishankar's personal view. The reason people responded was… this is what we feel."Earlier this month, Russian Foreign Minister Sergey Lavrov recalled how Jaishankar delivered a strong response to European leaders during a UN speech, telling them "to mind their own business" when they questioned why New Delhi continued to align itself with Moscow. He made these remarks while responding to a question on India's oil purchases during the World Youth Forum in the Russian city of Sochi. During an interactive session, Lavrov stressed the historical ties between the two countries, particularly Moscow's support for New Delhi during the Cold War period.

# Situation along LAC stable but sensitive, deployment extremely robust: Army Chief Manoj Pande

New Delhi,: Army Chief Gen Manoj Pande on Friday said he would describe the situation along the Line of Actual Control as "stable but sensitive" while asserting that deployment of Indian troops and other elements along the LAC is "extremely robust" and "balanced".During a panel discussion at a conclave here, he also said "we need to keep a close watch and monitor" what other developments are taking place along the border in terms of infrastructure and movement of troops.At the discussion on 'India amp; Indo-Pacific: Threats and Opportunities', held as part of the India Today Conclave 2024, the Army chief was asked a range of questions in the context of China's growing influence in the region and the future preparedness of the army "if the situation along the LAC escalates".The eastern Ladakh border standoff erupted on May 5, 2020, following a violent clash in the Pangong Lake area.Ties between the two countries nose-dived significantly following the clash in the Galwan Valley in June 2020 that marked the most serious military conflict between the two sides in decades.Asked what was the current situation at the LAC, Gen Pande said, "Very briefly if I were to sum up as to what the situation



is, I would describe it to be stable but sensitive. And, this is where we need to keep a close watch, monitor very closely the activities across the LAC, both in the immediate, shall we say depth, and further behind.""I would say upfront, our deployment in terms of the troops and other elements that we have along the LAC, is extremely robust and, it is balanced. We also have or we do maintain adequate reserves, in terms of our infantry formation and other artilleries and the other elements, to be able to deal with any situation that may arise across the entire length of the LAC. So, this is as far as our preparedness is concerned," he added.India and China recently held a fresh round of high-level military talks to resolve the border row that witnessed both sides agreeing to maintain "peace and tranquillity" on the ground but there was no indication of any breakthrough.The Army chief was also asked what lessons have been learnt from tussles at the border, to which he said, not only what is happening along the border, "I would say there are very profound lessons that we need to learn from conflicts happening around the world."These lessons are at the "strategic level, operational level and tactical level"."At the strategic level, national security is gaining salience in the international system and what it has shown is that when national interests are involved, nations would not hesitate to go to war. Second, in situation where you have contested borders, such as ours, the land will continue to remain a decisive domain of warfare," Gen Pande said.Third is self-reliance, it has shown that not only in this conflict, but also during the pandemic time, "the importance for us to become self-reliant, to have near zero dependency on ex/import requirements"."At the operational level, the importance of non-contact warfare, as we call it non-kinetic warfare... cyber, information space, battle of narratives, influence operations, these are some of the areas. All the lessons we need to see in our context," he said.Asked about a recent international report that claims the situation along the LAC may escalate, the Army chief said, "We do plan for different contingencies, and for each contingency, the responses would be different"."So, I would not want to get into the specifics as to what the response would be, but leave it by saying that our current deployment... is robust, and we do have response mechanism, for different contingencies that may arise, which also will be equally robust, equally effective," he asserted.And, while what is happening at the border is also important, there is also a need to "keep a close watch and monitor what other developments are taking place in terms of infrastructure, movement of troops, concentration of troops etc, so, this is a constant process, so not only the military in consonance with other intelligence agencies at the strategy level, we have all the wherewithal", Gen Pande said."So, it is for us to put it all together to make sure that we are neither strategically surprised nor tactically surprised," the Army chief added.Asked if the situation escalates, will Indian military's response will be different than what it was in the 1962 war, he said, "Certainly. Response will be effective and it will be what situation that comes about."Gen Pandey also said there is a need to identify as to how future conflicts will play out,

# Indian Navy foils Somali pirates' hijacking attempt, intercepts ex-merchant vessel Ruen

New Delhi [India]: In a daring operation to safeguard maritime security, the Indian Navy successfully thwarted Somali pirates from using a ex-merchant vessel Ruen to hijack ships traversing the region, the Indian Navy spokesperson said.The ex-MV Ruen, which had been commandeered by Somali pirates on December 14, 2023, was reported to have reappeared as a pirate vessel, threatening merchant shipping in the high seas. Responding swiftly to the threat, an Indian Navy warship engaged the pirate vessel on March 15.According to a statement issued by the Indian Navy, it was revealed that upon interception, the Ruen when intercepted opened fire on the Naval warship, prompting a response from naval officials.Acting in strict accordance with international law and protocols governing maritime security, the Indian Navy retaliated with minimal force necessary to neutralize the pirate threat and ensure the safety of seafarers and shipping lanes." #IndianNavy thwarts designs of Somali pirates to hijack ships plying through the region by intercepting ex-MV Ruen. The ex-MV Ruen, which had been hijacked by Somali pirates on #14Dec 23, was reported to have sailed out as a pirate ship towards conducting acts of #piracy on high seas," the Navy said in a post on social media platform X."The vessel was intercepted by the #IndianNavy warship on #15Mar. The vessel opened fire on the warship, which is taking actions iaw international law, in self-defence & to counter piracy, with minimal force necessary to neutralise the pirates' threat to shipping and seafarers. The pirates onboard the vessel have been called upon to surrender & release the vessel & any civilians they may be holding against their will," it said.The pirates aboard the vessel have been called upon by the Indian Navy to surrender immediately and release any civilians they may be holding against their will. The Indian Navy reiterated its unwavering commitment to maintaining maritime security and ensuring the safety of seafarers navigating through these perilous waters.This action by the Indian Navy serves as a testament to India's resolve to combat piracy and uphold international maritime laws.

# Supreme Court Raps SBI Again! Political Implications and Road Ahead Explained

The political landscape is intensifying as the debate over electoral bonds escalates, with opposition parties directing their criticism firmly towards the BJP. With the Lok Sabha elections looming, scheduled dates for which will be announced by the Election Commission today on March 16, 2024, the discourse is gaining momentum.Notably, the Supreme Court's recent decision to annul electoral bonds has added fuel to the fire, sparking a flurry of accusations and counter-accusations among political factions.

What are electoral bonds?

Introduced in 2017, electoral bonds allowed individuals and corporate groups to anonymously donate unlimited amounts of money to any political party. Under the electoral bond scheme, donors purchased electoral bonds from the State Bank of India (SBI) within specified denominations and handed them over to any political party of their choice. Beneficiary political parties of the bonds were not required to disclose the donor's identity, not even to the Election Commission of India (ECI).

Supreme Court on Electoral Bonds

A few weeks before the Lok Sabha elections, scheduled for April-May, the Supreme Court delivered a historic verdict to abolish the seven-year-old electoral funding system in mid-February. Additionally, the Supreme Court directed the State Bank of India (SBI) to provide all information regarding electoral bonds to the Election Commission.

Election Commission released the Electoral Bond data

Let us tell you that the Election Commission has complied with the time limit set by the Supreme Court and shared the information about the electoral bonds received from SBI on its website. It is noteworthy that the information revealed several notable purchasers of electoral bonds, which has sparked off a series of allegations and counter-allegations.

These parties received this much funding:

BJP led by PM Modi: Over 6,000 crores

Trinamool Congress (TMC) led by Mamata Banerjee:1,610 crores

Congress led by Sonia Gandhi: 1,422 crores

Bharat Rashtriya Samithi (BRS) led by K. Chandrasekhar Rao: 1,215 crores

Top 20 companies buying bonds:

According to the information available on the website of the Election Commission, the top 20 contributors are:

Future Gaming and Hotel Services Private Limited:1,368 crores

Mehta Engineering and Infrastructure: 966 crores

Quick Supply Chain Private Limited:410 crores

Haldia Energy Limited: 377 crores

Vedanta Limited: 376 crores

Essel Mining and Industries Limited: 225 crores

Western UP Power Transmission: 220 crores

Bharti Airtel Limited: 198 crores

Keventer Food Park Infrastructure Limited:195 crores

M K Enterprises Limited: 192 crores

Madan Lal Limited: 186 crores

Yashoda Super Specialty Hospital: 162 crores

Utkal Alumina International Limited: 145 crores

DLF Commercial Developers Limited: 130 crores

Jindal Steel and Power Limited: ?123 crores

BG Shirke Construction Technology Private Limited: 119 crores

Dhariwal Infrastructure Limited: 115 crores

Avis Trading Finance Private Limited: 113 crores

Torrent Power Limited: 107 crores

Birla Carbon India Private Limited: 105 crores

Supreme Court issued notice to State Bank of India



During the hearing on the Electoral Bonds case, the Supreme Court reprimanded the State Bank of India (SBI) and issued a notice to it, seeking a response by March 18th. The court questioned why the bank had not disclosed the bond numbers and why it had not provided the alphanumeric numbers. The court ordered SBI to disclose the bond numbers. Additionally, the Supreme Court instructed the Registrar of the apex court to ensure that the documents are scanned and digitized. Once the process is complete, the original documents will be returned to the Election Commission of India (ECI), and the ECI will upload them on its website by March 17th or earlier.

Prashant Bhushan raised questions about the Electoral Bonds

Prashant Bhushan wrote on his social media platform, 'On 11 April 23, Megha Engineering gives 100s Crs in Electoral Bonds to whom? But within a month it gets a 14,400 cr contract from BJP's Mah govt! Though SBI has hidden Bond numbers from the info, some of donors & parties match can be guessed. Most donations seem a quid pro quo.

# Yasin Malik faction's J-K Peoples Freedom League designated as 'unlawful organisation' for 5 years

New Delhi: The Union Government on Friday designated the Jammu and Kashmir Peoples Freedom League (JKPFL) as an 'Unlawful Organisation' under the anti-terror law for five years.A notification by the Home Ministry said that all factors of the league are involved in promoting, aiding and abetting secession of the Union Territory from India by involvement in anti-national and terrorist activities.According to the Ministry of Home Affairs, four factions of Jammu and Kashmir Peoples League (JKPL) have been indulging in unlawful activities, which are "prejudicial to the integrity, sovereignty and security of the country. All the leaders and members of all factions of the league have been involved in mobilising violent protests in various parts of Jammu and Kashmir for perpetrating unlawful activities, including sustained stone-pelting on security forces, it said.The organisations have also been accused



of sowing seeds of disaffection among people, exhorting people to destabilise public order, encouraging the use of arms to separate Jammu and Kashmir from India, promoting hatred against the government and calling for the boycott of elections on multiple occasions."The Modi government has designated the Jammu and Kashmir Peoples Freedom League as an 'Unlawful Association' for five years. The organization threatened India's integrity by promoting, aiding and abetting the secession of Jammu and Kashmir through terrorism. The Modi government will remain unsparing to people and organizations involved in terror activities," said Union Home Minister Amit Shah on X.

**Why was JKPFL banned?**

The Centre said if there are no immediate curbs on JKPL's activities, they will continue with the anti-national activities that are detrimental to the security and sovereignty of the country, continue advocating for the secession of the Union Territory and continue propagating false narratives and anti-national sentiments among the people to cause disaffection against Indian and disrupt public order.The designation against all four factions of the league was made under Section 3(1) of the Unlawful Activities (Prevention) Act (UAPA), 1967. The Centre declared JKPL (Mukhtar Ahmed Waza), JKPL (Bashir Ahmad Tota), JKPL (Ghulam Mohammad Khan) also known as Jammu and Kashmir Peoples Political League and JKPL (Aziz Sheikh) led by Yaqoob Sheikh as 'unlawful associations' with immediate effect for a time of five years.

**Centre extends ban on JKLF**

The Centre also extended the declaration of the 'Jammu and Kashmir Liberation Front (Mohd. Yasin Malik faction)' as an 'Unlawful Association' for a further period of five years, announced Home Minister Shah. He said the banned outfit continues to engage in activities that foment terror and secessionism in Jammu and Kashmir."Anyone found challenging the security, sovereignty and integrity of the nation will face harsh legal consequences," he asserted. The JKLF was banned in 2019 under the anti-terror law, days after the Centre banned Jamat-e-Islami (JeI-J&K) under the UAPA lawIt is worth mentioning that the 57-year-old Yasin Malik has been charged

Dolby ATMOS

# అందాల త్రిష అక్కడా కంబ్యాక్ అవుతోందా?



'పొన్నియన్ సెల్వన్' తర్వాత త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతుంది. అమ్మడికి కొత్త అవకాశాలు అనూహ్యంగా ఊపందుకున్నాయి. మెగాస్టార్ చిరంజీవి, విశ్వనటుడు కమల హాసన్ లాంటి సీనియర్ హీరోలతో పనిచేస్తోంది. 18 ఏళ్ల తర్వాత చిరంజీవితో కలిసి నటించే అవకాశం 'విశ్వంభర' ద్వారా సాధ్యమైంది. అంతకు ముందు ఇదే జోడీ స్టాలిన్ లో అలరించిన సంగతి తెలిసిందే. ఇక కమల్ హాసన్ తో మాత్రం ఇంతవరకూ నటించే అవకాశమే రాలేదు. తొలిసారి 'థగ్ లైఫ్' లో మణిశర్మ ఛాన్స్ ఇవ్వడంతో సాధ్యమైంది. ఇలా తెలుగు, తమిళ్ లో త్రిషకి తిరుగులేదని మరోసారి ప్రూవ్ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా 14 ఏళ్ల తర్వాత మళ్లీ బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోంది. సల్మాన్ ఖాన్ హీరోగా విష్ణు వర్దన్ దర్శకత్వంలో 'ది బుల్' అనే సినిమా తెరకెక్కుతుంది. ఇందులో హీరోయిన్ గా త్రిషని ఎంపిక చేసినట్లు సమాచారం.దీంతో 14 ఏళ్ల తర్వాత అమ్మడు బాలీవుడ్ లో అడుగు పెడుతుంది. 'కట్టామిట్టా' అనే చిత్రంతో అమ్మడు బాలీవుడ్ లో అడుగు పెట్టింది. అందులో అక్షయ్ కుమార్ హీరోగా నటించాడు. ఆయనకు జోడీగా త్రిష నటించింది. ఈ సినిమా పెద్దగా ఆడలేదు. దీంతో త్రిషకి హిందీలో అవకాశాలు రాలేదు. కొన్నాళ్ల పాటు ప్రయత్నాలు చేసింది గానీ బాలీవుడ్ దర్శకులు త్రిష వైపు చూడలేదు. దీంతో లాభం లేదనుకున్న త్రిష సౌత్ పైనే దృష్టి పెట్టి పనిచేసింది.అయితే విష్ణు వర్దన్ కూడా తమిళ దర్శకుడు అన్నది తెలిసిందే. త్రిషకి ఆ రకంగానే ఛాన్స్ వచ్చిందని కొంత మంది అంటున్నారు. అదే హిందీ డైరెక్టర్ అయితే అతడి ఛాయిస్ మరోలా ఉండేదని వినిపిస్తుంది. ఏది ఏమైనా త్రిషకిది మంచి అవకాశం. సెకెండ్ ఛాన్స్ ఆలస్యమైనా దాన్ని నిలబెట్టుకోవాల్సింది త్రిషనే.

# హీరో సహాయకుల ఖర్చు తడిసిమోపెడు.. నిర్మాత బెంబేలు!



ప్రముఖ కథానాయకుడి కుమారుడు మూడేళ్ల క్రితం బిగ్ బ్యాంగ్ తో కెరీర్ ప్రారంభించాడు. ఇప్పటికే రెండు సినిమాల్లో నటించి మూడో సినిమా కోసం సన్నాహకాల్లో ఉ న్నాడు. కానీ ఇంతలోనే అతడి యాటిట్యూడ్, గుణగణాలపై నెగెటివ్ ప్రచారం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. అతడు తన తప్పుడు ప్రవర్తనతో నిర్మాత ఆగ్రహానికి గురయ్యాడని, అతడి సినిమా ఆగిపోయిందని ప్రచారం సాగుతోంది. సంబంధిత వార్తలు మీడియాలో వైరల్ గా మారడంతో అతడి తండ్రి, స్టార్ హీరో షాక్ కి గురయ్యాడని తెలిసింది. ఈ కథనంలో ప్రముఖ హీరో ఎవరు? అంటే.. అతడు సునీల్ శెట్టి. ఆయన తనయుడు అహన్ శెట్టి గురించే ఈ ప్రచారం. అహన్ తన తదుపరి చిత్రం 'సాంకి' షూటింగ్‌లో ఉన్నాడు. అయితే మీడియా కథనాల ప్రకారం... అతడి వెంట మంది మార్భలం, పరివారం ఖర్చు నిర్మాత సాజిద్ నదియాడ్‌వాలాకు కోపాన్ని, నిరాశను కలిగించాయని ప్రచారమవుతోంది. బాలీవుడ్ హంగామా కథనం ప్రకారం.. సాజిద్ తన 'పాత స్నేహితుడు' సునీల్ శెట్టికి మాటిచ్చాడు. అహన్ తొలి చిత్రం 'తడప్' బాక్సాఫీస్ వద్ద సరిగా పని చేయకపోవడంతో అహాన్‌కు రెండవ అవకాశం ఇస్తానని వాగ్దానం చేశాడు. ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా అహన్ శెట్టి పరివారం ఖర్చు శ్రుతిమించిందని, దీని కారణంగా సాజిద్ ఇప్పుడు సినిమాను ఆపేస్తానని బెదిరించినట్టు కథనాలొచ్చాయి. "సాజిద్‌కి ఈ సినిమా విషయంలో రెండో ఆలోచన ఉంది. శాటిలైట్, డిజిటల్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఇప్పుడు పెద్దగా మార్కెట్ లేదు. అమెజాన్ ప్రైమ్ వీడియోతో బల్క్ డీల్ కుదుర్చుకోవడం వల్ల సాజిద్ డిజిటల్ హక్కులను విక్రయించగలిగినప్పటికీ, సినిమా శాటిలైట్ లేదా డిజిటల్ హక్కుల కోసం అతడు ఆశించినంత డబ్బును పొందలేకపోయాడు. దానికి తోడు హీరో ఖర్చు అదనపు భారం కాకూడదని భావించాడు" అని పాపులర్ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ పేర్కొంది. సాజిద్ తన సినిమా కథానాయకుడి పరివారం (బందోబస్తు) ఖర్చులను చూశాక సహనాన్ని కోల్పోయాడు. అహాన్ సిబ్బంది ఖర్చులు (జుట్టు, మేకప్, స్పాట్, స్టైలిస్ట్, డ్రైవర్, చెఫ్, ట్రైనర్ వీళ్లందరి కోసం అయ్యే ఖర్చు) ప్రొడక్షన్ హౌస్ కి బదలాయిస్తున్నాడు. ఈ బిల్లులే చాలా ఎక్కువగా ఉన్నాయి. దీంతో సాజిద్ సూటిగా అహన్ ని బెదిరించాడు. ఇలా అయితే వ్యాపారం చేయలేనని చెప్పాడు. ప్రాజెక్ట్ రూపకల్పన అర్థవంతంగా ఉండాలి" అని ఆవేదన చెందాడట.అయితే ఈ ప్రాజెక్ట్‌ను వదులుకోవద్దని సాజిద్‌ను అభ్యర్థించడానికి చిత్రకథనాయకుడి తండ్రి, ప్రముఖ హీరో సునీల్ శెట్టి బరిలో దిగాల్సి వచ్చిందని కూడా కథనాలొస్తున్నాయి. ఇది మాత్రమే కాదు... సాజిద్‌కు అధిక ఖర్చులకు సంబంధించినంత వరకు సహాయం చేయడానికి కూడా సునీల్ శెట్టి ముందుకొచ్చాడని గుసగుసలు వినిపిస్తున్నాయి.గత కొన్ని నెలలుగా పలువురు నిర్మాతలు నటీనటుల పరివారం ఖర్చుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతకుముందు కరణ్ జోహార్ కూడా భారీ ఫీజులు డిమాండ్ చేస్తున్న నటీనటులపై విరుచుకుపడ్డాడు. నటీనటులు తమ పారితోషికాలను పునఃసమీక్షించుకోవాలని, మారిన పరిస్థితులను బట్టి ఆర్టిస్టులు కూడా మారాల్సి ఉందని, ఖర్చులు తగ్గించుకోవాలని కూడా కరణ్ సూచించారు. కరణ్ కంటే ముందు అనురాగ్ కశ్యప్ కూడా నటీనటుల అసమంజసమైన డిమాండ్లు, వారి పరివారం బడ్జెట్ల పెరుగుదలకు నిర్మాతలు, ఏజెన్సీలను నిందించాడు. స్టార్‌ను బ్రాండ్‌గా మార్చడంలో ఏజెన్సీలు వేలు పెట్టిన తర్వాత ఖర్చులు పెరిగాయని ఆయన అన్నారు.

# పారితోషకంలో గేమ్ ఛేంజర్ ఈ దేశీ గాళ్



ఫలానా హీరోయిన్ 2 కోట్లు అందుకుంటోంది.... 3 కోట్లు అందుకుంటోంది..! అని మాత్రమే వినేవాళ్లం. కానీ ఆ రోజులు పోయాయి. ఇప్పుడు అగ్ర కథానాయికలు 10-20 కోట్ల మధ్య పారితోషికాలు అందుకుంటున్నారు. కెరీర్ ప్రారంభించి రెండు మూడు హిట్లు కొడితే చాలు 2-4 కోట్ల రేంజ్ పారితోషికాలు అందుకుంటున్నారు ఆ క్రేజ్‌తో. కేవలం డజను సినిమాల్లో నటించిన జాన్వీ కపూర్, అరడజను సినిమాల్లో నటించిన అనన్య పాండే లాంటి కథానాయికలే 5 కోట్లు అంతకుమించి పారితోషికాలు అందుకుంటున్నారు. %అయితే భారతదేశంలో ఒక్కో సినిమాకి 40 కోట్లు అందుకుంటున్న ఏకైక కథానాయికగా ప్రియాంక చోప్రా ఒక సెన్సేషన్. మాజీ మిస్ ఇండియా.. విశ్వసుందరిగా కిరీటాన్ని గెలుచుకుని నటనలో కెరీర్ ని ప్రారంభించి.. మూడు దశాబ్దాల పాటు అజేయంగా ఏలిన పీసీ వ్యక్తిగత జీవితంలోను ఎంతో హ్యాపీగా ఉంది. నేడు బాలీవుడ్ టు హాలీవుడ్ సత్తా చాటిన ప్రియాంక చోప్రా భారతదేశంలో కోటి పారితోషికం అందుకున్న తొలి కథానాయికగా రికార్డులు బ్రేక్ చేసింది. అగ్ర నటిగా ఒక్కో సినిమాకి 40 కోట్ల పారితోషికం అందుకుంటూ సంచలనంగా మారింది. పీసీ గ్లోబల్ స్టార్ గా ఎదిగారు. అందుకే తాను ఎంత డిమాండ్ చేస్తే అంతా ఇస్తున్నారు. అయితే తన మార్కెట్ ని గ్లోబల్ స్థాయికి విస్తరించడం ద్వారా మాత్రమే పీసీ ఈ స్థాయిని అందుకుందని విశ్లేషించాలి. భారతదేశం నుండి అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా పీసీకి మాత్రమే అర్హత ఉంది. గ్లోబల్ మార్కెట్లో హవా సాగిస్తున్న దేశీ గాళ్ ప్రియాంక చోప్రా ఒక్కో ప్రాజెక్ట్‌కు రూ. 40 కోట్ల వరకు వసూలు చేస్తుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో షో సిటాడెల్ కోసం 40 కోట్లు వసూలు చేసింది. ఫోర్బ్స్ ప్రకారం.. భారతదేశంలో ఒక్కో చిత్రానికి 14-20 కోట్ల మేర పారితోషికం అందుకుంటోంది. పీసీ కాకుండా ఇతర కథానాయికల్లో కంగనా రనౌత్, కత్రినా కైఫ్ ఒక్కో సినిమాకు 25 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కరీనా కపూర్, అనుష్క శర్మ, ఐశ్వర్య రాయ్ బచ్చన్ వంటి వారు రూ. 10-20 కోట్ల మధ్య వసూలు చేస్తారు. దీపికా పదుకొణె 20కోట్లు డిమాండ్ చేస్తోందని కథనాలొచ్చాయి. ఆ తర్వాత అలియా భట్ 12 కోట్లు అందుకుంటోందని ప్రచారం ఉంది.

# బుజ్జమ్మని సర్ ప్రైజ్ లతో ముంచేస్తున్నారుగా?



నాగచైతన్య మాస్ లుక్...పాకిస్తాన్ బ్యాక్ డ్రాప్ సన్నివేశాలు వంటివి ఎంతో ఆసక్తిక రంగా మలిచినట్లు కనిపిస్తుంది. యువ సామ్రాట్ నాగచైతన్య కథనాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో 'తండేల్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఉత్తరాంధ్ర మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని వాస్తవం సంఘటనల్ని ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చాయి. నాగచైతన్య మాస్ లుక్...పాకిస్తాన్ బ్యాక్ డ్రాప్ సన్నివేశాలు వంటివి ఎంతో ఆసక్తిక రంగా మలిచినట్లు కనిపిస్తుంది పాకిస్తాన్ గడ్డపై భారతీయుడు ధైర్యసాహసాల్ని చందు హైలైట్ చేసిన విధానం ప్రేక్షకుల్ని ఆకట్టుకుం టుంది. దీంతో తదుపరి అప్ డేట్స్ కోసం అభిమానులు అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది. వైజాగ్, ఉడిపి, హైదరాబాద్ లాంటి చోట కీలక సన్నివేశాలు చిత్రీక రించారు. స్టోరీ అంతా ఇక్కడి బ్యాక్ డ్రాప్ లోనే ముడిపడి ఉ ండటంతో ఔట్ డోర్ షూటింగ్ అవసరం పడలేదు. అవసరం మేర పాకిస్తాన్ జైళ్లు, అక్కడి లొకేషన్లకు సంబంధించిన సెట్లు వేసి చిత్రీకరిస్తున్నారు.ప్రస్తుతం తాజా షెడ్యూల్ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. ప్రధాన తారాగణంపై కీలకమైన టాకీ సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. నాగచైతన్య, సాయిపల్లవి హాజరవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే సెట్స్ లో నిన్నటి రోజును సాయి పల్లవిని తండేల్ యూనిట్ సత్కరించింది. %-%విరాట పర్వం%-,-% గార్గి%-% చిత్రాల్లో సాయి పల్లవి నటనకు గానూ ఉత్తమ నటిగా రెండు ఫిలింఫేర్ అవార్డులు రావడంతో ఆమెని తండేల్ టీమ్ ఘనంగా సన్మానించింది. దానికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.అలాగే మే లో జరిగిన సాయి పల్లవి పుట్టిన రోజు వేడుకల్ని సైతం చిత్ర యూనిట్ అంతే ఘనంగా నిర్వహించింది. ఆఫ్ స్క్రీన్‌లో షూటింగ్ స్పాట్‌లో సాయి పల్లవి చేసే అల్లరి, హ్యాపీనెస్, చిలిపితనం ఇలా అన్నింటినీ చూపిస్తూ ఓ స్పెషల్ వీడియో రిలీజ్ చేసి విషెస్ తెలియజేసారు. ఇందులో సాయి పల్లవి ఎంతో క్యూట్‌గా హైలైట్ అయింది. తండేల్ సినిమాలోనూ సాయి పల్లవి డీగ్లామర్ పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. బుజ్జమ్మ పాత్రలో సాయి పల్లవి మెప్పించనుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఆ పాత్ర లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# ఇన్నాళ్లకు టిల్లు లుక్ మారింది..!



సిద్ధు జొన్నలగడ్డ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం అయినా కూడా ఆయనకు సక్సెస్ దక్కింది మాత్రం 'డీజే టిల్లు' తో అనే విషయం తెల్సిందే. డీజే టిల్లు సినిమా కి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమా కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. టిల్లు గెటప్ తోనే సిద్ధు గత మూడు సంవత్సరాలుగా మీడియా కు కనిపిస్తున్నాడు. బయట ఏ కార్యక్రమం జరిగినా కూడా టిల్లు మూవీ లో ఎలా అయితే కనిపించాడో అలాగే కనిపిస్తున్నాడు. మాస్ లుక్ లో సిద్ధు ను చూసి బోర్ కొడుతుంది అనుకున్న వారికి తన కొత్త లుక్ ను సిద్ధు చూపించాడు. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకత్వంలో తెలుసు కదా అనే సినిమాలో నటించబోతున్నాడు. ఇటీవలే సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రివీల్ చేయడం జరిగింది. స్టైలిష్ లుక్ లో చాలా హ్యాండ్సమ్ గా సిద్ధు జొన్నలగడ్డ కనిపిస్తున్నాడు అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సిద్ధు కు గుర్తింపు మరియు స్టార్ డమ్ తెచ్చి పెట్టిన టిల్లు లుక్ నుంచి బయటకు వచ్చాడు. డీజే టిల్లు మరియు టిల్లు స్క్వేర్ సినిమాల తర్వాత సిద్ధు చేస్తున్న సినిమా తెలుసు కదా సినిమా చేస్తున్న నేపథ్యంలో అందరి దృష్టి ఈ సినిమా పై ఉంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో రాబోతున్న 30వ సినిమా ఇదే కావడం విశేషం. ఈ సినిమాకు మ్యూజిక్ ని థమన్ అందించబోతున్నాడు. భారీ అంచనాల నడుమ రూపొందనున్న ఈ సినిమా లో సిద్ధు లుక్ కి మంచి మార్కులు పడ్డాయి. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

# రాజాసాబ్ తెలివైన నిర్ణయం..!



కల్కితో మరో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్న ప్రభాస్ బాహుబలి 2 తర్వాత మరో 1000 కోట్లు అందుకున్నాడు. పాన్ ఇండియా స్టార్ గా ప్రభాస్ చేస్తున్న సినిమాలు అవి సృష్టిస్తున్న సంచలనాలు ఇవన్నీ ఫ్యాన్స్ కి పండగ చేసుకునేలా చేస్తున్నాయి. కల్కి 2898 ఏడి తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమా రాజా సాబ్. ఈ సినిమాను కూడా సాధ్యమైనంతవరకు ఈ ఇయర్ ఎండింగ్ లో కానీ లేదా నెక్స్ట్ ఇయర్ జనవరిలో రిలీజ్ చేయాలని చూస్తున్నారు %మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమాను పీపుల్ మీడియా నిర్మిస్తుంది. ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లాన్ నెక్స్ట్ లెవెల్ లో ఉందని తెలుస్తుంది. కల్కి లాంటి విజువల్ వండర్ తర్వాత ప్రభాస్ ఈసారి ఎంటర్టైనర్ తో రాబోతున్నాడని తెలుస్తుంది. రాజా సాబ్ సినిమా కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తుందని అంటున్నారు. ఐతే సినిమా రిలీజ్ విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. ప్రభాస్ సినిమా రిలీజ్ అంటే ఇక మిగతా సినిమాలన్నీ తప్పుకోవాల్సిందే. కల్కి తర్వాత వస్తున్న సినిమా కాబట్టి రాజా సాబ్ మీద మరింత అంచనాలు ఉంటాయి. ఐతే ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఎట్టిపరిస్థితుల్లో నవంబర్ కల్లా పూర్తి చేసి కుదిరితే డిసెంబర్ 20 లేదా జనవరి మొదటి వారం రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఆల్రెడీ క్రిస్మస్ రేసులో సినిమాలు రిలీజ్ ప్లాన్ చేసుకున్నారు. ఐతే ప్రభాస్ క్రిస్ మస్ కి ఐదు రోజులు ముందు రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ అప్పుడు కుదరకపోతే మాత్రం జనవరి మొదటి వారం అంటే 5, 6 తేదీల్లో ఈ సినిమా రిలీజ్ చేసే ఛాన్సులు ఉన్నట్టు తెలుస్తుంది. సంక్రాంతికి టార్గెట్ గా ఆల్రెడీ సినిమాలన్నీ రిలీజ్ షెడ్యూల్ చేసుకున్నాయి. పొంగల్ కి రాజా సాబ్ వస్తే మళ్లీ గొడవ మొదలవుతుంది. అందుకే సంక్రాంతికి కాకుండా జనవరి ఫస్ట్ వీక్ లోనే ఈ సినిమా చేయాలని అనుకుంటున్నారు. రాజా సాబ్ సినిమా డిసెంబర్ 20 లేదా జనవరి మొదటి వారంలో రిలీజ్ అయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమా విషయంలో మారుతి చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com